

## ఎస్సీఆర్పీలు పనితీరు మెరుగుపరచుకోవాలి

- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవు.
- జీపిఎస్ పాఠశాలల్లో విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి
- ఐటీడీఏ పీఓ బి. రాహుల్

15 లో

### కాంగ్రెస్ లోకి
## భారీ చేరికలు

- పార్టీ సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన కార్యకర్తలు
- నిరుపేదలకు పక్కాగృహాలు అందించేందుకు ప్రభుత్వం సంసిద్ధంగా ఉంది
- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



9 లో

DD9 వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం, నవంబర్ 12, 2025




# దళారుల రాజ్యం
# ముడుపుల పూజ్యం

**రెవెన్యూ శాఖలో అవినీతి జలగలు**

- సర్వే నెం 49 లో నకిలీ పట్టాల దందా
- ఒకే సర్వే పై రెండు పట్టాలు ఇచ్చిన ఘనులు
- సర్వే చేయడం కోసం మూడు లక్షలు డిమాండ్
- ప్రైవేట్ వ్యక్తి చేతుల్లో ప్రభుత్వ భూములు
- జిల్లా కలెక్టర్ దృష్టి సారించాలి



వివరాలు 2 లో

రెవెన్యూ శాఖ అవినీతిపై చర్యలు తీసుకునే విషయంలో ఉన్నతాధికారుల తీరు వారి విశ్వసనీయతను ప్రశ్నించేలా చేస్తుంది. మణుగూరు ప్రాంతంలో భూకబ్జాలు, పట్టాల మార్పిడి వంటి విషయాల్లో కొందరు కిందిస్థాయి ఉద్యోగులు చేస్తున్న అవినీతి పై అనేక ఆరోపణలు వస్తున్నప్పటికీ ఉన్నత స్థాయి అధికారులు వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడంలో కొంత పక్షపాత ధోరణి అవలంబిస్తున్నారని అపవాదలు మూట గట్టుకుంటున్నారు. లక్షల్లో జీతాలు తీసుకుంటూ అవినీతికి పాల్పడడమే కాక, చట్టబద్ధంగా పనిచేయాల్సిన అధికారులు నిర్లక్ష్య ధోరణి వహించడం పరిపాటిగా మారింది. ఈ మధ్యకాలంలో ఓ ప్రైవేటు ఉద్యోగి, ఓ భూమి సర్వే చేసేందుకు ఏకంగా మూడు లక్షల రూపాయలు డిమాండ్ చేశాడనే వార్తలు బలంగా వినిపిస్తున్నాయి. అంతేకాక ఆ శాఖకు సంబంధించిన ఉద్యోగి కూడా ప్రస్తుతం పని చేస్తున్న తాసిల్దార్ ముందు పని చేసిన తాసిల్దార్ ఉన్నప్పుడు 70 వేల రూపాయలు తీసుకున్నాడని ఆ శాఖకు సంబంధించిన వ్యక్తులే చర్చించుకుంటున్నారంటే మళ్ళీ మణుగూరు రెవిన్యూ శాఖలో అవినీతి జలగలు లంచాల పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపణలు వెల్లడవుతున్నాయి.

మణుగూరు, డిడి9 వార్త



### భద్రాద్రిలో భక్తికి
## పునాది

- 'జై శ్రీరామ్' ఇటుకల తయారీకి కలెక్టర్ ప్రత్యేక చొరవ
- భక్తుల భాగస్వామ్యంతో భద్రాచలం దేవస్థానంలో పవిత్ర నిర్మాణం

13 లో

భద్రాచలం శ్రీ సీతారామ దేవస్థానం ప్రాంగణంలో "జై శ్రీరామ్" ముద్రతో కూడిన ఇటుకల తయారీకి సంబంధించిన కార్యక్రమం త్వరలో పట్టాలెక్కనుంది. ఈ పవిత్ర నిర్మాణంలో భక్తులను భాగస్వాములను చేయాలనే లక్ష్యంతో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రత్యేక చర్యలు చేపట్టారు.

- భద్రాచలం, డిడి9 వార్త




6 లో

### నిషేధిత గంజాయి రవాణా
## చేస్తే కఠిన చర్యలు

- చైతన్యం-డ్రగ్స్ పై యుద్ధం కార్యక్రమంలో బైక్ ర్యాలీజెండా ఊపి ప్రారంభించిన ఎస్పీ రోహిత్ రాజ్

## మానసిక ధైర్యమే నిజమైన బలం

- సమస్యలు పంచుకోవడం బలహీనత కాదు.. ధైర్యానికి సంకేతం
- ఒత్తిడిని ఎదుర్కొని నిలబడగలిగితేనే నిజమైన పోలీస్.. సీపీ అంబర్ కిషోర్ ఝూ



8 లో

### కాళేశ్వరం పుష్కర్ ఘాట్ పనులను
## ఎన్నడూ పూర్తి చేస్తారు

- దేవాదాయ శాఖ కమిషనర్ హరీష్

6 లో




# దళారుల రాజ్యం ముడుపుల పూజ్యం

## రెవెన్యూ శాఖలో అవినీతి జలగలు

- సర్వే నెం 49 లో నకిలీ పట్టాల దందా
- ఒకే సర్వే పై రెండు పట్టాలు ఇచ్చిన ఘనులు
- సర్వే చేయడం కోసం మూడు లక్షలు డిమాండ్
- ప్రైవేట్ వ్యక్తి చేతుల్లో ప్రభుత్వ భూములు
- జిల్లా కలెక్టర్ దృష్టి సారించాలి



**రెవెన్యూ శాఖ అవినీతిపై చర్యలు తీసుకునే విషయంలో ఉన్నతాధికారుల తీరు వారి విశ్వసనీయతను ప్రశ్నించేలా చేస్తుంది. మణుగూరు ప్రాంతంలో భూ కబ్జాలు, పట్టాల మార్పిడి వంటి విషయాల్లో కొందరు కిందిస్థాయి ఉద్యోగులు చేస్తున్న అవినీతి పై అనేక ఆరోపణలు వస్తున్నప్పటికీ ఉన్నత స్థాయి అధికారులు వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడంలో కొంత పక్షపాత ధోరణి అవలంబిస్తున్నారని అపవాదలు మూట గట్టుకుంటున్నారు. లక్షల్లో జీతాలు తీసుకుంటూ అవినీతికి పాల్పడడమే కాక, చట్టబద్ధంగా పనిచేయాల్సిన అధికారులు నిర్లక్ష్య ధోరణి వహించడం పరిపాటిగా మారింది. ఈ మధ్యకాలంలో ఓ ప్రైవేటు ఉద్యోగి, ఓ భూమి సర్వే చేసేందుకు ఏకంగా మూడు లక్షల రూపాయలు డిమాండ్ చేశాడనే వార్తలు బలంగా వినిపిస్తున్నాయి. అంతేకాక ఆ శాఖకు సంబంధించిన ఉద్యోగి కూడా ప్రస్తుతం పని చేస్తున్న తాసిల్దార్ ముందు పని చేసిన తాసిల్దార్ ఉన్నప్పుడు 70 వేల రూపాయలు తీసుకున్నాడని ఆ శాఖకు సంబంధించిన వ్యక్తులే చర్చించుకుంటున్నారంటే మళ్ళీ మణుగూరు రెవిన్యూ శాఖలో అవినీతి జలగలు లంచాల పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపణలు వెల్లడవుతున్నాయి.**

**మణుగూరు, డిడి9 వార్త**

### సర్వేనెంబర్ 49 లో పట్టాల దందా..

మణుగూరు ప్రాంతంలో కొంతమంది వ్యక్తులు కలిసి ఓ వ్యవస్థను ఏర్పాటు చేసుకొని వ్యవస్థీకృత నేరాలకు పాల్పడుతూ ఎవరైనా ప్రశ్నిస్తే బెదిరింపులకు పాల్పడుతున్నారని తెలుస్తోంది. వారు చేసే తప్పిదాలను ఎవరు ప్రశ్నించిన దాడులు చేపిస్తామని కొందరు రాజకీయ నాయకుల వద్ద చెప్పుకొస్తున్నారట. అయితే సర్వే నెంబర్ 49 లో అనేక అక్రమాలు జరిగాయి అనే ఫిర్యాదులు వస్తున్నాయి. ఎస్టీ అసైన్డ్ భూమిని బీసీలకు కేటాయిస్తూ ఓకే సర్వే నెంబర్ పై రెండు పట్టాలు చేశారంటే ఎంతటి అవినీతి జరిగిందో స్పష్టమవుతుంది. అవినీతి అధికారులు ఉన్నంతకాలం భూ మాఫియా ఈ ప్రాంతంలో అడ్డగోలు అక్రమాలు చేస్తూ దందా సాగిస్తూనే ఉంటున్నారు. కరప్షన్ అధికారులను ప్రసన్నం చేసుకొని పదుల సంఖ్యలో 49 సర్వేలో భూ పట్టాల మార్పిడి పెద్ద ఎత్తున చేశారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏకంగా బ్రతికున్న వారిని చనిపోయినట్టుగా ధ్రువీకరణ పత్రాలు సృష్టించి అసైన్డ్ భూములను స్వాధీనం చేసుకున్నారంటే ఎంతటి బరితెగింపు చర్యలకి పాల్పడ్డారు. అధికారుల ఓ మాఫియాకు చేదోడుగా ఉంటూ ఎంత వెనకేసుకున్నారో అర్థమవుతుంది. ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న తహసిల్దార్ భూపట్టాల మార్పిడి పై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

### ప్రైవేట్ వ్యక్తి చేతిలో ప్రభుత్వ భూములు..

రెవెన్యూ శాఖలో ఓ ప్రైవేట్ వ్యక్తి చేస్తున్న అవినీతి తీరు. ఆ శాఖకు తలవంపులు తెస్తుంది. సర్వే చేయాలంటే పెద్ద మొత్తంలో డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఓ ప్రభుత్వ భూమిని రీ సర్వే చేయాలంటే ఏకంగా మూడు లక్షల రూపాయలు డిమాండ్ చేశాడని తెలుస్తోంది. ప్రభుత్వ భూములను ప్రైవేటు వ్యక్తులకు చెప్పకుండా గోప్యంగా ఉంచే గురుతర బాధ్యత సదరు అధికారులకు ఉంటుంది. అన్ని విషయాలు ఆ ప్రైవేట్ వ్యక్తితో చర్చించడం ద్వారా ఆ శాఖకు ఆయన వల్ల అవినీతి చెదలు పడుతుంది. ఎక్కడ ప్రభుత్వ భూములు ఉన్నాయో వాటిని భూ మాఫియాకు అందిస్తున్నట్లు వాటిని ఏ విధంగా హస్తగతం చేసుకోవాలో సులభమైన మార్గాలు చెబుతూ భూములను కొల్లగొట్టే పనిలోపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం కేటాయిస్తున్న ఇందిరమ్మ ఇండ్లకు స్థలాలు లేక ఎంతోమంది పేదలు ఇబ్బందులు పడుతుంటే అధికారులు మాత్రం వారి శాఖలో ఉంటూ రహస్యంగా ఉండాల్సిన విషయాలను బహిర్గతం చేస్తున్న వారిపై ఉదాసీనంగా వ్యవహరించడం పట్ల అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మణుగూరు రెవిన్యూ శాఖలో జరుగుతున్న అవినీతి తంతుపై జిల్లా కలెక్టర్ దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.



## సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభను జయప్రదం చేద్దాం

# సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు రావులపల్లి రవికుమార్

- 40 దేశాల నుండి రానున్న ప్రతినిధులు
- 5 లక్షల మందితో భారీ బహిరంగ సభ

**దుమ్ముగూడెం నవంబర్ 11 (డిడి9 వార్త ):**



పీడిత, తాడిత ప్రజల జీవితాలకు భరోసా కల్పించేందుకు దేశ స్వతంత్రానికి ముందే ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శత వసంత ముగింపు సభ డిసెంబర్ 26న ఖమ్మం కేంద్రంగా జరగనుందని,ఈ బహిరంగ సభను జయప్రథం చేసేందుకు ప్రతీ ఒక్కరూ పాటుపడాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు రావులపల్లి రవికుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం లక్ష్మీనగరం పార్టీ కార్యాలయంలో సిపిఐ కౌన్సిల్, కార్యవర్గ సమావేశం మండల సహాయ కార్యదర్శి కాక వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతగడ్డపై కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి ఈ డిసెంబర్ 26 నాటికి వందేళ్లు పూర్తవుతుందని, దేశ స్వతంత్ర సంగ్రామంలో బానిస సంకెళ్ల నుండి భరత మాత విముక్తి కోసం కమ్యూనిస్టు కార్యకర్తలు అలుపెరగని పోరాటాలు చేశారన్నారు. భగత్ సింగ్ లాంటి యువ కిషోరాలు నమ్మిన సిద్ధాంతం కోసం ఉరి కొయ్యలను సైతం ముద్దాడారని గుర్తు చేశారు. ఆనాటినుండి నేటి వరకు పీడత ప్రజల పక్షాన నిలబడింది ఎర్రజెండా మాత్రమే అని, ఎర్రజెండాల పని అయిపోయిందని అవహేళన చేసిన వారికి ఈ శతవసంత ఉత్సవాల బహిరంగ సభ గుణపాఠం కావాలన్నారు. 40 దేశాల నుండి కమ్యూనిస్టు పార్టీల ప్రతినిధులు, మేధావులు, కవులు, కళాకారులు ఉత్సవ ముగింపు సభకు తరలివస్తున్నారని, ఈ బహిరంగ సభను మరింత ఎరుపెక్కించేందుకు మండల నలుమూలల నుండి వేలా దిగా ప్రజలను తరలించాలని కోరారు.5 లక్షల మందితో ఖమ్మం కేంద్రంగా జరిగే ఉత్సవాల ముగింపు సభ దేశానికే గర్వకారణం కానుందన్నారు. ఎర్రజెండా నీడలో అమరులైన ప్రతీ ఒక్కరికీ ఈ శతవసంత ఉత్సవం అంకితం కావాలని ఆకాంక్షించారు. అనంతరం ఈ మహాసభకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బొల్లోజు వేణు,సహాయ కార్యదర్శి తాటిపూడి రమేష్ సీనియర్ నాయకులు నోముల రామిరెడ్డి కార్యవర్గ, కౌన్సిల్ సభ్యులు ,పాయం ఎర్రయ్య పాయం రాజు, గొంది నాగేశ్వరరావు, కొరస కోటేష్, రాచకొండ సురేష్, బొనగాల లింగయ్య, రాజిరెడ్డి పొడియం మనీందర్, అంజిరెడ్డి, చెంచల కృష్ణ,పెనుబల్లి లక్ష్మీబాయి, కారం రమణమ్మ,బాలకృష్ణ, నాగేశ్వరరావు, కోడి నాగేశ్వరరావు, సత్తిబాబు, మడక ముత్తయ్య పాల్గొన్నారు

# 'కళ్యాణ లక్ష్మి', 'షాదీ ముబారక్' చెక్కుల పంపిణీ

- 27 కుటుంబాలకు చెక్కులు పంపిణీ
- నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం - ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

**భద్రాచలం, నవంబర్ 11 (డిడి9 వార్త)**



భద్రాచలం నియోజకవర్గంలోని నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ పథకాల చెక్కులను స్థానిక శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం భద్రాచలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల తహసిల్దార్ దనియాల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. మండలంలోని మొత్తం 27 కుటుంబాలకు సంబంధించిన చెక్కులను ఎమ్మెల్యే వెంకట్రావు తమ చేతుల మీదుగా సంబంధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ, "నిరుపేద కుటుంబాలు వివాహాలు చేసుకునే క్రమంలో ఆర్థిక ఇబ్బందులు పడకూడదనే ముందస్తు ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాలను అమలు చేస్తోంది" అని అన్నారు. నియోజకవర్గ ప్రజలు ఈ పథకాలను సక్రమంగా వినియోగించుకోవాలని ఆయన కోరారు.చెక్కులు అందుకున్న కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి కి, అలాగే స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, ప్రోగ్రాం ఇంచార్జి నవాబ్, మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎడపల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్

**బోధన్,నిజామాబాద్ జిల్లా (డీడీ9 వార్త) :**

నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి మంగళవారం అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో కలిసి ఎడపల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన తహసీల్దార్ దత్తాద్రి, సిబ్బందితో భూభారతి కార్యక్రమం అమలు, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) సన్నాహక అమలు తీరుపై సమీక్ష నిర్వహించారు. భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన పెండింగ్ దరఖాస్తులను అత్యంత వేగవంతంగా, నిర్ణీత గడువులోపు పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. దరఖాస్తుల పరిష్కారంలో ఎటువంటి జాప్యం జరగకుండా రోజువారీగా వాటిని పర్యవేక్షిస్తూ చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా దరఖాస్తులను తిరస్కరించిన పక్షంలో అందుకు గల కారణాలను స్పష్టంగా పేర్కొనాలని సూచన చేశారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ఎస్.ఐ.ఆర్. సన్నాహక ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని కేటగిరీల వారీగా మ్యాపింగ్ విధానాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు.



## భద్రాచలంలో 'జన్ సున్వాయి

# సెషన్'కు రంగం సిద్ధం

- మౌలిక వసతులపై చర్చ
- ఐటీడీఏ పీఓ బి రాహుల్

**భద్రాచలం, నవంబర్ 11 డిడి9 వార్త**



గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు, జనజాతీయ గౌరవ్ దివాస్ వేడుకల్లో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ముఖ్యమైన కార్యక్రమానికి భద్రాచలం ఐటీడీఏ శ్రీకారం చుట్టింది. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ మంగళవారం విడుదల చేసిన ప్రకటన ప్రకారం, జిల్లాలోని 19 మండలాల్లో గుర్తించిన 131 'ఆది సేవా కేంద్రాలలో' ఈనెల 13వ తేదీ గురువారం నాడు మొదటి 'జన్ సున్వాయి సెషన్' కార్యక్రమం నిర్వహించనున్నారు.

ఈ సెషన్‌లో భాగంగా ప్రత్యేక గ్రామసభ నిర్వహించి, ఆయా గ్రామాల్లోని మౌలిక వసతుల కల్పన, సమస్యలపై చర్చించనున్నారు.

ఈ 'జన్ సున్వాయి'లో PM JANMAN, DAJGUA, ఆది కర్మయోగి అభియాన్ వంటి సంక్షేమ పథకాల అమలు తీరుపై స్థానిక ప్రజల స్పందనలు తెలుసుకోవాలని అధికారి పేర్కొన్నారు. అంతేకాకుండా, నవంబర్ 15 జాతీయ వేడుకల సందర్భంగా ప్రతి ఆది సేవా కేంద్రంలో భగవాన్ బిర్సా ముండా జయంతిని పురస్కరించుకుని ఇతర గిరిజన స్వాతంత్ర్య వీరులను స్మరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో స్వయం సహాయక సంఘాలు, యువజన సంఘాలు, ప్రజా ప్రతినిధులు భాగస్వామ్యమై పురోగతి సాధించాలని, ఇది "ఆవురవ్, వికాస్ ఔర్ సమ్మాన్" (గౌరవం, అభివృద్ధి మరియు సమ్మానం) ను సూచిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు నియమించబడ్డ సంబంధిత అధికారులు, సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని ఐటీడీఏ పీఓ రాహుల్ ఆదేశించారు.

## మణుగూరు పారిశుధ్యం, దోమల నియంత్రణ, వీధి కుక్కల నివారణ చర్యలు చేపట్టాలి

**మణుగూరు, నవంబర్ 11 డి డి 9 వార్త ( ప్రతినిధి )**

మణుగూరు మండలంలోని అన్ని గ్రామపంచాయతీలు,మున్సిపాలిటీ పరిధిలో పారిశుధ్యం, దోమల నియంత్రణ, వీధి కుక్కల నివారణపై తక్షణ చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నే రవి ఎంపీడీవో టి. శ్రీనివాస్ గారికి కమిషనర్ ప్రసాద్ గార్లకి వినతిపత్రం అందజేశారు.

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,**

మణుగూరు మండలంలోని పంచాయతీలు, మున్సిపాలిటీ పరిధిలో చెత్తా చెదారం పేరుకుపోయి, డ్రైనేజీలు సరిగా లేకపోవడంతో మురుగునీరు నిలబడి దోమల ప్రబలత పెరిగింది. దీనివల్ల ప్రజలు అనారోగ్యానికిగురవుతున్నారని తెలిపారు.

**వీధి కుక్కల సమస్యపై కూడా ఆందోళన వ్యక్తం చేస్తూ,**

వీధి కుక్కలు పిచ్చి వ్యాధితో పిల్లలను కరుస్తున్నాయి. మటన్, చికెన్ మార్కెట్ల వద్ద వ్యర్థాలు బహిర్గతంగా పడేయడంతో కుక్కలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఈ సమస్యలపై అధికారులు తక్షణ చర్యలుతీసుకోవాలి వారు కోరారు. ఈ విజ్ఞప్తిపై కమిషనర్ ప్రసాద్ సానుకూలంగా స్పందించి, తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు కర్నే రవి విలేకరులకు తెలిపారు....



# నేడు మేడారం కు రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , సీతక్క రాక

**తాడ్వాయి (నవంబర్ 11 డిడి 9 వార్త) :-**

మేడారం సమీక్ష సమావేశానికి విచ్చేస్తున్న మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరియు సీతక్క గార్ల పర్యటనను విజయవంతం చేయాలని కోరినా తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్. బుధవారం అనగా రేపు ఉదయం 11:00 గంటలకు తాడ్వాయి మండల మేడారం సమ్మక్క సారలమ్మ తల్లుల జాతర కొరకు ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథులుగా మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరియు మంత్రి సీతక్క గార్లు విచ్చేస్తున్న సందర్భముగా అట్టి సమావేశానికి ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు అందరూ సమీక్ష సమావేశానికి హాజరయి మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలని కోరినా తాడ్వాయి మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్.




# మెగా జాబ్ మేళా ను యువత సద్వినియోగం చేసుకోవాలి

- **పిరినాకి నవీన్**

**మణుగూరు, నవంబర్ 11, డిడి9 వార్త**

ఈనెల 19వ తేదీన స్థానిక భద్రాద్రి స్టేడియంలో జరుగు మెగా జాబ్ మేళా ను మండలంలోని నిరుద్యోగ యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలని మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినాకి నవీన్ కోరారు. మండల నాయకుల సమక్షంలో మంగళవారం పోస్టర్ ఆవిష్కరణ చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశంలోని 100 మెగా కార్పొరేట్ కంపెనీలు ఈ జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొని 4వేల ఉద్యోగాలు కాల్పుంచాలనే ఉద్దేశం సిఏం రేవంత్ రెడ్డి, సింగరేణి సి&ఎండీ బలరాం మాట్లాడి ఇంత గొప్ప అవకాశాన్ని నియోజకవర్గ ప్రజలకు అందించిన ఘనత ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు దక్కుతుందన్నారు. పినపాక నియోజకవర్గాన్ని అన్నిరంగాలలో సాంకేతిక పరంగా అభివృద్ధి చేయడంతో పాటు ఈ జాబ్ మేళా ద్వారా నిరుద్యోగ యువతకు వేలాది ఉద్యోగాలు కల్పించిన ఘనత పాయం వెంకటేశ్వర్లు చెందుతుందనీ వారికీ హృదయపూర్వక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. మణుగూరు కాంగ్రెస్ కమిటీ తరుపున ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు శివ సైదులు, మైనార్టీ అధ్యక్షులు ఎండి రహీం, మండల నాయకులు గాండ్ల సురేష్, బొజ్జా త్రిమూర్తులు, అప్పన నరేష్, కొర్లకుంట అప్పారావు, వాసంశెట్టి వెంకట్రావు, బత్తుల శీను, దేగల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.






# మేడారంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై

## బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాజకీయం చేయద్దు అని హెచ్చరిస్తున్నాం

- **ముమ్మరంగా కొనసాగుతున్న మేడారం జాతర అభివృద్ధి పనులు.**
- **మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ పూజరులతో కలసి అభివృద్ధి పనులను పరిశీలించిన తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.**
- **మేడారం జాతర ప్రారంభం అయ్యేవరకు పనులన్నీ పూర్తి చేస్తాం.**
- **కమీషన్ల కొరకు కక్కుర్తి పడే పార్టీ బీఆర్ఎస్ పార్టీ.**
- **మేడారం సమ్మక్క - సారలమ్మ తల్లుల దగ్గర రాజకీయంగా ఎదగడానికి చూస్తున్న నీచమైన వ్యక్తులు బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు.**
- **ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి , తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్.**

**తాడ్వాయి (నవంబర్ 11 డిడి 9వార్త):-**



మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ అమ్మవార్ల సన్నిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను , పగిడిద్దరాజు , గోవిందరాజుల గద్దేలను సోలారంలను పరిశీలించిన తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు....

ఈ సందర్భంగా సమ్మక్క సారలమ్మ పూజారుల సంఘం అధ్యక్షులు సిద్ధబోయిన జగ్గారావు గారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఎన్నడూ లేని విధంగా ముందు చూపుతో గుడి ప్రాంగణంలో అభివృద్ధి పనులు చేయడం సంతోషంగా భావిస్తున్నాను అని అన్నారు. గుడి ప్రాంగణంలో రాజకీయ పార్టీల నాయకులు అభివృద్ధి పనులకు సంబంధించి అసత్య ఆరోపణలు చేయడం సరైంది కాదు అని అన్నారు. గౌరవ సీఎం రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు , రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క గారు ప్రత్యేక చొరవతో అభివృద్ధి పనులు చేస్తుంటే వారిపై విమర్శించడం సరైన పద్ధతి కాదు అని తెలిపారు. ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి , తాడ్వాయి మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్ గారు మాట్లాడుతూ...... మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరకు కోటి మందికి పైగా దర్శనం చేసుకునేందుకు వస్తుంటారు , మేడారం జాతర అభివృద్ధి నీ ప్రపంచం నలుమూలల తెలిసేలా మేడారం జాతర ఏర్పాట్లు చేస్తున్న మంత్రీ సీతక్క గారినీ చూసి ఓర్చుకోలేక చిల్లర రాజకీయాలు చేస్తూ పూట గడుపుతున్నారు. బడే నాగ జ్యోతి కనీసం నువ్వు బిఆర్ ఎస్ పార్టీ అధికారంలో జెడ్పీ చైర్మన్ పదవిలో ఉన్నప్పుడు అప్పటి ముఖ్యమంత్రి కేసిఆర్ గారు మేడారం జాతర కు రాకుండా గిరిజన జాతరను , గిరిజనులను వారి సంస్కృతిని అవమణించినప్పుడు ఎక్కడికి వెళ్ళావు నాగజ్యోతి ., అసలు నీకు సీతక్క గారి గురించి మాట్లాడే అర్హత కూడా లేదు , మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తాడ్వాయి మండలాన్ని దత్తత తీసుకొని మరీ ఏం అభివృద్ధి చేశారో మీరే చెప్పాలి నాగజ్యోతి , అభివృద్ధి చేస్తుంటే ఇంత నీచంగా దిగజారుతార తప్పుడు మాటలు మాట్లాడడం మానుకో , ఇప్పటికైనా నువ్వు మేడారం జాతర అభివృద్ధికి అడ్డు పడకుండ , అభివృద్ధికి దోహద పడాలి అని అన్నారు. ములుగు జిల్లాలో మీరు గతంలో అధికారంలో ఉన్నప్పుడు ఎంత అభివృద్ధి చేశారో , మరీ మేము అధికారంలోకి వచ్చి రెండేండ్లు అవుతుంది మరీ మేము ఎంత అభివృద్ధి చేశామో చెప్తాం అని హెచ్చరించారు. మేడారం జాతర అభివృద్ధి కి 200 కోట్ల రూపాయలు కాకుండా ఇంకా అవసరమైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ద్రుష్టికి తీసుకెళ్లి ఇంకా మంజూరు చెపిస్తం కానీ వెనకడుగు వేసే ప్రసక్తే లేదని అన్నారు. ములుగు జిల్లా లో ఎక్కడ అభివృద్ధి పనులు జరుగుతుంటే అక్కడ ప్రత్యక్షమై లేనిపోని ఆరోపణలు చేస్తూ చిల్లర రాజకీయాలు చేయడం మీ బీఆర్ఎస్ పార్టీ నాయకులకే దక్కుతుంది. ఇకనైనా రాజకీయంతో కాకుండా మానవత్వం తో ఆలోచించు నువ్వు ఒక ఆదివాసి బిడ్డవే కదా నాగజ్యోతి మేడారం జాతర అభివృద్ధి జరుగుతుంటే నువ్వు ఎందుకు అడ్డు పడుతున్నావ్ నువ్వు ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకొని మాట్లాడాలని అన్నారు. మరొక సారి మేడారం అభివృద్ధి పనులపై అసత్యపు ఆరోపణలు చేయడం మానుకో ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ పులి సంపత్ గౌడ్ , గౌరవ మండల అధ్యక్షులు జాలపు అనంత రెడ్డి , మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అరెం లచ్చు పటేల్ , మండల ఉపాధ్యక్షులు ఇప్ప నాగేశ్వర్ రావు , సహకార సంఘం మాజీ చైర్మన్ పాక సాంబయ్య , బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎండీ ముజఫర్ , ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పీరిల వెంకన్న , తాడ్వాయి మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దొర , సమ్మక్క పూజారి యూత్ కాంగ్రెస్ మేడారం అధ్యక్షులు సిద్ధాబోయిన రానా రమేష్ , ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు వావిలాల రాంబాబు , బీసీ సెల్ మండల అధ్యక్షులు యాషాడపు మల్లయ్య , మండల నాయకులు ఆలేటి జైపాల్ రెడ్డి , అట్టం సమ్మయ్య , ఎనగంధుల బాపు రెడ్డి , కాక రంజిత్ , గ్రామ కమిటీ అధ్యక్షులు రాపోలు సంజీవ రెడ్డి , కోటే నరసింహులు , సిద్దబోయినా శ్రీనివాస్ , మహిళా నాయకురాలు గోంది సరిత , కాక అనిత , యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ జాలిగపు జంపన్న ,కారేంగుల మహేష్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# 108 వాహనం తనిఖీ..

**నవంబర్ 11 డిడి 9 వార్త వెంకటాపురం(నూగూరు).**

మండల ప్రభుత్వ వైద్యశాలలోని 108 వాహనాన్ని మంగళవారం ఉమ్మడి వరంగల్ జిల్లా 108 కు సంబంధించిన ఉన్నతాధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ నజీరుద్దీన్, ములుగు జిల్లా ఇంచార్జ్ రాజ్ కుమార్ లు తనిఖీల్లో పాల్గొన్నారు. రికార్డులు తనిఖీ చేశారు. వాహనంలో ఉన్న మందులు వాటి యొక్క స్థితిగతులు కనుక్కున్నారు. వాటి యొక్క నిల్వలు చూసి రికార్డులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం 108 సిబ్బంది ఈఎంటి సతీష్, ప్రవీణ్, పైలెట్ కుమార్ స్వామి, రాధాస్వామిలు పాల్గొన్నారు.





# జాతీయ విద్యా దినోత్సవం ను మదర్ థెరిస్సా కళాశాలలో ఘనంగా నిర్వహించారు

**భద్రాచలం నవంబర్ 11 డిడి9 వార్త**

భారతదేశ తొలి విద్యాశాఖామంత్రి, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137వ జయంతిని పురస్కరించుకుని జాతీయ విద్యా దినోత్సవాన్ని స్థానిక మథర్ థెరిస్సా బిఈడి విద్యా కళాశాలలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కళాశాల కరస్పాండెంట్ తోటమత ప్రభాకర్, డైరెక్టర్ తోటమత వెంకటరమణ పాల్గొని మౌలానా ఆజాద్ సేవలను కొనియాడారు. కళాశాల డైరెక్టర్ వెంకటరమణ మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, దేశ ప్రగతికి, భవిష్యత్తుకు విద్య ఎంతటి కీలకమో విద్యార్థులకు వివరించి, విద్య యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు

# భూ సేకరణ త్వరగా పూర్తి చేయాలి

- **ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్**

**భూపాలపల్లి బ్యూరో నవంబర్ 11 (డిడి 9 వార్త )**

తాడిచర్ల 1 కోల్ బ్లాక్ ఓపెన్‌కాస్ట్ మైన్‌కు అవసరమైన భూ సేకరణ ప్రక్రియ పూర్తి చేయాలని రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జన్కో సీఎండీ హరీష్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, థర్మల్, కోల్ డైరెక్టర్లుతో కలిసి తాడిచర్ల 1 కోల్ బ్లాక్ ఓపెన్‌కాస్ట్ మైన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు మైనింగ్ కార్యకలాపాలు, ఉత్పత్తి ప్రక్రియ, భద్రతా ప్రమాణాలు, పర్యావరణ చర్యలు వంటి అంశాలను పరిశీలించారు. మైనింగ్ ప్రాంతం నుండి తాడిచర్ల గ్రామాన్ని, వాహన ప్రాంగణం, యంత్రాలను, ఫీడర్ బ్రేకర్ పరిశీలించారు. భూసేకరణకు సంబంధించిన పరిహారం పంపిణీ, పునరావాస చర్యలు వంటి విషయాలపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏ ఎం ఆర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. భూసేకరణ, పునరావాస చర్యలు న్యాయబద్ధంగా, పారదర్శకంగా, వేగంగా పూర్తిచేయాలని సూచించారు. అనంతరం తాడిచర్ల నుండి కేటీపీపీ వరకు కన్వేయర్ బెల్ట్ నిర్మాణం, రవాణామార్గం, దూరాబారాలపై ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెన్కో సి.ఎం.డి హరీష్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మగారు పాల్గొన్నారు.



అధికారులు కన్వేయర్ బెల్ట్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ, రహదారి మార్గం, భద్రతా చర్యలు, అవసరమైన నిర్వహణ ప్రక్రియపై వివరాలు అందించారు. కన్వేయర్ బెల్ట్ నిర్మాణం పూర్తయితే రహదారి రవాణాపై భారం తగ్గి సమర్థవంతంగా బొగ్గు పంపిణీ జరుగుతుందని తెలిపారు. విద్యుత్ అంతరాయం లేకుండా రానున్న రోజుల్లో నిరంతరాయ విద్యుత్ సరఫరా జరగాలని ఆయన సూచించారు. కెటిపిపిలో 28 మెగా వాట్ల సోలార్ ప్లాంట్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఆయన వెంట ఆయన వెంట థర్మల్ డైరెక్టర్ రాజశేకర్ రెడ్డి, కోల్ డైరెక్టర్ రాగ్యా, విద్యుత్తు శాఖ ఈ డి లక్ష్మయ్య కెటిపిపి సీఈ శ్రీ ప్రకాష్, ఎస్ ఈ ముత్యాల రావు, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, విద్యుత్తు శాఖ ఎస్ ఈ మల్చూర్ నాయక్, తహసీల్దార్ రవి కుమార్, ఏ ఎం ఆర్ ప్రతి నిధులు తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో వ్యాపారి మృతి

**నవంబర్ 11 డిడి9 వార్త వెంకటాపురం( నూగురు).**



మండల కేంద్రంలో ఓ చిరు వ్యాపారం చేసుకుంటున్న వ్యక్తి మంగళవారం తెల్లవారుజామున హఠాత్తుగా గుండెపోటుకు గురై మృతి చెందిన సంఘటన విషాదం నింపింది. మండల కేంద్రానికి చెందిన బొల్లె వెంకట(చలం) చలమయ్య(56) అనేక సంవత్సరాలుగా మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ సమీపంలో తన వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాడు. సోమవారం సైతం తన దుకాణాన్ని తెరిచి వ్యాపారం ముగించుకొని రాత్రి ఇంటికి వెళ్ళాడు. మంగళవారం తెల్లారిన తర్వాత కూడా నిద్ర లేవకపోవడంతో కుటుంబ సభ్యులు లేపే ప్రయత్నం చేయగా అతడు బిగిసిపోయి ఉండడం గమనించారు. వెంటనే అతడిని స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు. వెంకట చలమయ్య మరణం పట్ల స్థానికులతో పాటు వ్యాపారులు, స్నేహితులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. అందరితో స్నేహపూర్వకంగా, సౌమ్యుడిగామెలిగే వెంకట చలమయ్య మరణం పట్ల మండల కేంద్రంలో విషాదం అలముకున్నది.

# విద్యాభివృద్ధికి పునాది వేసిన మహనీయుడు అబుల్ కలామ్ ఆజాద్

- **జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, నవంబర్ 11, డీడీ9 వార్త**

భారత రత్న, భారతదేశ తొలి కేంద్ర విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ సేవలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ జీవితంలో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ 137వ జయంతి, మైనార్టీల సంక్షేమ దినోత్సవం మరియు జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనతో కలిసి హాజరైమౌలానా చిత్రపటానికి



పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యాభివృద్ధికి పునాది వేసిన మహనీయుడు మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ సేవలు అపారమని అన్నారు. ఆయన భారత తొలి విద్యాశాఖ మంత్రిగా దేశ విద్యా విధానానికి పునాది వేయడంతో పాటు పేద, వెనుకబడిన వర్గాల పిల్లల విద్యకు మార్గం చూపారని వివరించారు. మౌలానా ఆజాద్ బహుముఖ ప్రజ్ఞాశాలి, స్వాతంత్ర్య సమరయోధుడు, కవి, రచయిత, విద్యావేత్తగా దేశానికి ఎనలేని సేవలు అందించారని గుర్తు చేశారు. ఆయన చూపిన మార్గం నేటికీ విద్యావేత్తలకు, విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరు విద్యావంతులు కావాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యాభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయని తెలిపారు. అర్హులందరూ ఈ పథకాలను సద్వినియోగం చేసుకుని తమ జీవితాన్ని అభివృద్ధి దిశగా నడిపించుకోవాలని సూచించారు. ప్రస్తుతం భారతీయులు ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల్లో విశిష్టమైన సేవలు అందిస్తున్నారంటే, దానికి పునాది మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ చూపిన విద్యా దార్శనికతేనని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధికారి సంజీవరావు, బీసీ వెల్ఫేర్ అధికారిని విజయలక్ష్మి, ఐడిఓసి అధికారులు, సిబ్బంది మరియు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కోటగిరిలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ కు ఘన నివాళి

**బోధన్, నిజామాబాద్ జిల్లా నవంబర్ 11 (డీడీ9 వార్త) :**

భారతదేశపు మొట్టమొదటి విద్యాశాఖా మంత్రి, మహోన్నత స్వాతంత్ర్య సమరయోధుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారి 137వ జయంతిని పురస్కరించుకుని కోటగిరి ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మౌలానా ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. దేశ విద్యారంగానికి ఆయన అందించిన విశేష కృషిని స్మరించుకున్నారు. ఈ జయంతి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మైనార్టీ జిల్లా కార్యదర్శి అయిన ఎం.ఏ. హుస్సేన్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మౌలానా ఆజాద్ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడుస్తూ, విద్య యొక్క ప్రాముఖ్యతను గుర్తించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి మహమ్మద్ అయూబ్, ఏయా ఖాన్ నాయక్, హుస్సేన్ మహమ్మద్ ఖాన్, సోషల్ మీడియా అశోక్ సుల్తాన్, ఎం.ఆర్.పి.ఎస్ జిల్లా కార్యదర్శి సోంపూర్ పోచిరాం పాల్గొన్నారు.



# పోలీసుల వాహన తనిఖీలు..

**వెంకటాపురం(నూగూరు), నవంబర్ 11(డిడి9 వార్త)**

మండల పరిధిలోని పాలెం గ్రామ శివారులో వెంకటాపురం ఎస్సై కొప్పుల తిరుపతిరావు, మరో ఎస్సై సాయి కృష్ణలు మంగళవారం వాహన తనిఖీలను విస్తృతంగా చేపట్టారు. మంగళవారం వెంకటాపురంలో వారాంతపు సంతకావటంతో మండల కేంద్రానికి వచ్చే వాహనాల ధ్రువపత్రాలు, రాకపోకలు క్షుణ్ణంగా పరిశీలించారు. చత్తీస్గడ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా సరిహద్దు పోలీస్ సర్కిల్ కావడంతో మావోయిస్టుల తనిఖీలను సైతం ముమ్మరం చేశారు. మంగళవారం తెల్లవారుజాము నుంచే బీజాపూర్ జిల్లా సమీపంలోని అటవీ ప్రాంతంలో మావోయిస్టులకు భద్రతా దళాలకు మధ్య భారీ ఎత్తున ఎన్కౌంటర్ సాగుతుండడంతో అటువైపుగా ఈ ప్రాంతానికి అసాంఘిక శక్తులు వచ్చే అవకాశం సైతం ఉండడంతో గస్తీని మమ్మరం చేశారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయడంతో పాటు, అనుమానిత వ్యక్తులను ప్రశ్నించే వివరాలు సేకరించారు. ఈ తనిఖీల్లో సివిల్ పోలీసులతో పాటు సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.





# కాళేశ్వరం పుష్కర్ ఘాట్ పనులను ఎన్నడూ పూర్తి చేస్తారు

- **దేవాదాయ శాఖ కమిషనర్ హరీష్**
- **- పుష్కర్ ఘాట్ వద్ద పనులను పరిశీలన , అధికారుల అగ్రహం**

**కాళేశ్వరం, (డి డి 9 వార్త)**

కాళేశ్వరం గోదావరి మెయిన్ ఘాట్ వద్ద జరుగుతున్న ఆర్చి నిర్మాణంలో జాప్యం పట్ల దేవాదాయ శాఖ కమిషనర్ హరీష్ దేవాదాయ శాఖ ఇంజినీరింగ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించిన ఆయన పనుల్లో ఇంత అలసత్వమా చర్యలు తప్పవని హెచ్చరించారు. మళ్ళీ తాను డిసెంబర్ లో వస్తానని అప్పటి వరకు పనులు పూర్తి చేయకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

దేవాలయ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై షెడ్యూల్ తయారు చేయాలని సూచించారు. సరస్వతి పుష్కరాల సందర్భంగా చేపట్టిన ఆర్చి నిర్మాణం ఇంతవరకు పూర్తి చేయలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆలయ అభివృద్ధి పనులు ప్రతిష్టాత్మకమైనవని, భక్తుల నమ్మకానికి భంగం కలగకుండా అత్యుత్తమ నాణ్యత పాటించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని గుర్తుచేశారు. పనుల్లో వేగం, పారదర్శకత తప్పనిసరి ఉండాలని నిర్లక్ష్యం చూపిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ స్పష్టం చేశారు.అంతకుముందు రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, దేవాదాయశాఖ కమిషనర్ హరీష్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, థర్మల్ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి సరస్వతి ఘాటును సందర్శించారు.

# నిబంధనలు డొల్ల... తాగితే ఒళ్ళు గుల్ల...

- **మినరల్ వాటర్ బాటిల్ లో ఆపరిశుభ్రత..**
- **అధికారుల తనికిలు శూన్యం...**
- **ప్రజల నుండి తీవ్ర స్థాయిలో ఆరోపణలు..**
- **మినరల్ వాటర్ లో దుర్వాసన, అడుగు భాగంలో పాకురు, నలకలు, తో కూడిన మినరల్ బాటిల్స్ ....**

**మణుగూరు/ డి డి 9 వార్త. (ప్రతినిధి)**



నియోజకవర్గంలోని మణుగూరు,కరకగూడెం , పినపాక మండలలో విక్రయానికి లభిస్తున్న మినరల్ వాటర్ బాటిళ్లలో అపరిశుభ్రత ఉందన్న ఆరోపణలు తీవ్ర స్థాయిలో వినిపిస్తున్నాయి. తాగునీటి పేరుతో ప్రజలకు అందిస్తున్న ఈ బాటిళ్లు వాస్తవానికి శుద్ధి ప్రమాణాలకు చాలా దూరంగా ఉన్నాయని వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొన్నిచోట్ల పరిశీలించినప్పుడు బాటిళ్లలో మట్టి, పాకూరు, చిన్న కణాలు, ఇంకా కొన్నింటిలో దుర్వాసన కూడా వస్తోందని ప్రజలు ఆరోబిస్తున్నారు. తాగునీటి నాణ్యతను నిర్ధారించే పర్యవేక్షణ లేకపోవడం వల్ల అనేక ప్రైవేట్ ఫ్యాక్టరీలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**ఆరోగ్య పరిరక్షణ నిపుణులు..**

చెబుతున్నదేమిటంటే, శుద్ధి చేయని నీటిని తాగడం వల్ల పేగు వ్యాధులు, టైఫాయిడ్, జలుబు, కడుపు నొప్పులు, మరియు కీళ్ల వాపులు, ఇతర ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. ప్రజల ఆరోగ్యం అనే అంశాన్ని పక్కనపెట్టి వ్యాపార ప్రయోజనాల కోసం కొంతమంది తయారీదారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఏజెన్సీ గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో తాగునీటిపై ఆధారపడే సాధారణ ప్రజలు ఈ మినరల్ వాటర్ బాటిళ్లను నమ్మి వినియోగించడం వల్ల పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతోంది. కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికే ఈ వాటర్ వల్ల పిల్లలు, వృద్ధులు ఆరోగ్య సమస్యలకు గురవుతున్నట్లు సమాచారం. ప్రజలు ఇప్పుడు స్వచ్ఛతపై అనుమానాలు వ్యక్తం చేస్తూ సంబంధిత అధికారులను చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రజా ఆరోగ్య శాఖ అధికారులు, ఫుడ్ సేఫ్టీ అధికారులు తక్షణమే ఫ్యాక్టరీలపై తనిఖీలు జరిపి, నాణ్యతా ప్రమాణాలు పాటించని కంపెనీలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ఆరోగ్య రక్షణ కోసం తాగునీటిపై నిరంతర పర్యవేక్షణ అవసరమని నిపుణులు సూచిస్తున్నారు.

# కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి వారి ఆలయంలో పూజలు చేసిన ఉన్నత అధికారులు

**కాళేశ్వరం (డి డి 9 వార్త )**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో ఉన్నా శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి ఆలయంలో రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, దేవాదాయ శాఖ కమిషనర్ హరీష్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, థర్మల్ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వీరు అంతకు ముందు త్రివేణి సంగమం గోదావరి నీటిలో ప్రత్యేక స్నానములు ఆచరించి గోదావరి మాతకు ప్రత్యేక పూజలు చేసి,ఆలయం వద్దకు రాగా ఆలయ అర్చకులు, దేవాదాయశాఖ అధికారులు పూర్ణకుంభం, మేళతాళాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. అమ్మవారికి విశేష పూజలు చేశారు.ఆలయ అర్చకులు అధికారులకు ఆశీర్వచనం చేసి, స్వామి వారి తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ సంధ్యారాణి, ఆలయ ఈఓ మహేష్ తదితరులు పాల్గొన్నారు.





# పదవులకే ఆయన అలంకారం

**డిడి 9 వార్త హైదరాబాద్**




పి ఆర్ టి యు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కె.వి రమణకు అరుదైన గౌరవం దక్కింది. ఆ సంఘ ఉపాధ్యాయ మాసపత్రిక ఉపసంపాదకులుగా నియమితులైన ఆయన ఇటీవల ఆ బాధ్యతలను స్వీకరించారు. పి ఆర్ టి యు ప్రధాన కార్యాలయం హైదరాబాదులో రాష్ట్ర పి ఆర్ టి యు అధ్యక్షులు పులగం దామోదర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకర బిక్షం గౌడ్ ప్రధాన సంపాదకులు జగన్ గుప్తా ఆధ్వర్యంలో ఆయన బాధ్యతలను స్వీకరించారు. పి ఆర్ టి యు లు పలు కీలక పదవులను అలంకరించిన ఆయన ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారాల విషయంలో చేసిన రాజీలేని పోరాటాలు ఎన్నో ఉన్నాయి. సంఘంలో గత 27సంవత్సరాలుగా నిర్విరామంగా సేవలందిస్తూ ఉపాధ్యాయ మనల్ని పొందిన ఆయనకు అనేక పదవులు అలంకారంగా మారాయి. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో సైతం పి ఆర్ టి యు తరపున ఆయన చేసిన ప్రచారం ఎంతో కీలకం. ఉపాధ్యాయుల బదిలీలు ప్రమోషన్లు వంటి ప్రక్రియలో కె.వి రమణ చేసిన విస్తృతమైన సేవలు ప్రశంసనీయం. ఈ నేపద్యంలోనే మరో కీలకమైన బాధ్యత ఆయన దరి చేరింది. పి ఆర్ టి యు సంఘ మాసపత్రిక కు ఉపసంపాదకులు గా ఆయన నియమించడం పట్ల ఉపాధ్యాయులు హర్షణ వ్యక్తం చేస్తున్నారు.

# నిషేదిత గంజాయి రవాణా చేస్తే కఠిన చర్యలు

- **చైతన్యం - డ్రగ్స్ పై యుద్ధం కార్యక్రమంలో బైక్ ర్యాలీ**
- **జెండా ఊపి ప్రారంభించిన ఎస్పీ రోహిత్ రాజ్**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, నవంబర్ 11, డీడీ9 వార్త**

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పిలుపు మేరకు నవంబర్ 15వ తేదీ వరకు జిల్లా పోలీసులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చైతన్యండ్రగ్స్ పై యుద్ధం కార్యక్రమాలలో భాగంగా ఈ రోజు సుజాతనగర్ పోలీసుల ఆధ్వర్యంలో సుజాతనగర్ సెంటర్ నుండి లక్ష్మిదేవిపల్లి, ఇల్లందు క్రాస్ రోడ్డు వరకు భారీ బైకు ర్యాలీని నిర్వహించడం జరిగింది. ముందుగా ఈ ర్యాలీని ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ చైతన్యం అనే కార్యక్రమం ద్వారా నిషేదిత గంజాయి వంటి మత్తు పదార్థాల బారిన యువత పడకుండా,వారికి అవగాహన కల్పించడం, గంజాయి అక్రమ రవాణాను అడ్డుకోవడం కోసం నిరంతర తనిఖీలు చేపట్టడం వంటి కార్యక్రమాలను జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు పోలీసులు చేపడుతున్న ప్రతి కార్యక్రమానికి ప్రజలు సహకరిస్తున్నందుకు ధన్యవాదాలు తెలియజేశారు. గంజాయి అక్రమ రవాణా చేసే వారి సమాచారం అందించి భాద్యత గల పౌరులుగా తమ కర్తవ్యాన్ని నిర్వర్తించాలని కోరారు.మత్తుకు బానిసలై యువత తమ భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారని అన్నారు. ఎవరైనా నిషేదిత గంజాయిని అక్రమంగా రవాణా చేస్తూ గానీ,విక్రయిస్తూ గానీ పట్టుబడితే అట్టి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుని,అవసరమైతే పీడియాక్టులను కూడా నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఎస్పీ జెండాను ఊపి బైకు ర్యాలీని ప్రారంభించారు.1000 మందికి పైగా ఈ ర్యాలీలో స్థానికులు, ప్రముఖులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,కొత్తగూడెం 2టౌన్ సీఐ ప్రతాప్,చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,1టౌన్ సీఐ కరుణాకర్, లక్ష్మీదేవిపల్లి ఎస్సై రమణారెడ్డి, సుజాతనగర్ ఎస్సై రమాదేవి సిబ్బంది పాల్గొన్నారు





# మెపా ఆధ్వర్యంలో అందెశ్రీ కి కన్నీటి నివాళి



**డి డి 9 వార్త, ములుగు :**

ఈ రోజు మెపా అధ్వర్యంలో అందెశ్రీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించిన మెపా బాధ్యులు. ఈ సందర్భంగా మెపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ..... జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం అంటూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రానికి రాష్ట్రీయ గీతం అందించిన గొప్ప ప్రజాకవి అందెశ్రీ అని అన్నారు. అందెశ్రీ హఠాత్తుగా మృతి చెందడం తెలంగాణ రాష్ట్రానికి, సాహిత్య లోకానికి తీరని లోటని, తన పాటలతో ప్రజల గుండెల్లో నిత్యం అమరజీవిగా అందెశ్రీ నిలుస్తారని, మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు అంటూ తన పదాలతో మానవత్వాన్ని మేల్కొల్పిన గొప్ప రచయిత అందెశ్రీ అని తెలిపారు.

తెలంగాణ సాహితీ లోకానికి, ఆయన చేసిన సేవలు అపారమైనవని, ఎన్నో విప్లవాత్మక, సామాజిక అంశాలపై గేయాలు రచించారు, తెలంగాణ కవిత్వాన్ని ప్రజలకు దగ్గర చేసిన ప్రజాకవి అందెశ్రీ మరణం తెలంగాణ సమాజానికి, సాహిత్య రంగానికి పూడ్చి లేని లోటు అని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అందెశ్రీ'కి నివాళులు అర్పించిన వారిలో మెపా రాష్ట్ర కార్యదర్శి నీరటి రాజు ముదిరాజ్, మెపా ములుగు జిల్లా అధ్యక్షుడు అచ్చునూరి కిషన్ ముదిరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల నాగరాజు ముదిరాజ్, జిల్లా ఉపాధ్యక్షుడు భూమ నరేష్ ముదిరాజ్, వెంకటాపూర్ మండల అధ్యక్షుడు మేకల రమేష్ ముదిరాజ్, వరంగల్ ప్రధాన జిల్లా కార్యదర్శి పెండ్యాల కృష్ణ ముదిరాజ్, హన్మకొండ జిల్లా అధ్యక్షుడు పులి రాజేష్ ముదిరాజ్, హన్మకొండ జిల్లా ఉపాధ్యక్షుడు మట్టపల్లి సాంబయ్య ముదిరాజ్, కార్యదర్శి కేశబోయిన కోటేశ్వర రావు, పల్లెబోయిన సూర్యప్రకాశ్ ముదిరాజ్, 8 వ డివిజన్ కార్యదర్శి పులి మహేష్ ముదిరాజ్, ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు బోడ రంజిత్ ముదిరాజ్, నర్సంపేట పట్టణ అధ్యక్షుడు నూనె రంజిత్ ముదిరాజ్, నర్సంపేట డివిజన్ అధ్యక్షుడు పిట్టల కుమార్ ముదిరాజ్, దుగ్గొండి మండల గౌరవ అధ్యక్షుడు దండు రాజేందర్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌టీపీసీ రామగుండంలో స్ట్రెస్ మేనేజ్‌మెంట్ వర్క్‌షాప్

**పెద్దపల్లి, నవంబర్ 11 (డీడీ9 వార్త):**

ఉద్యోగుల మానసిక ఆరోగ్యం, సానుకూల ఆలోచనా విధానాన్ని పెంపొందించేందుకు ఎన్‌టీపీసీ రామగుండం ఉద్యోగ అభివృద్ధి కేంద్రం ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు "స్ట్రెస్ మేనేజ్‌మెంట్ అండ్ పాజిటివ్ థింకింగ్" వర్క్‌షాప్ నిర్వహించారు. బ్రహ్మకుమారీస్ నిపుణులు డా. బి.కే. ఉమారాణి, బి.కే. రాజనీ, బి.కే. శోభ ఉద్యోగులకు ధ్యానం, వర్క్-లైఫ్ బ్యాలెన్స్, యాంగర్ మేనేజ్‌మెంట్ వంటి అంశాలపై మార్గదర్శకత్వం ఇచ్చారు. ప్రత్యేక సెషన్‌కు ఎన్‌టీపీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సి.కే. సమంతా అధ్యక్షత వహించారు. జీవితంలో సమతుల్యత, ప్రశాంతమైన మనసు ఉంటేనే నిజమైన విజయాలు సాధ్యమవుతాయని ఆయన పేర్కొన్నారు. ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొని, సానుకూల ఆలోచనలతో కార్యాలయ వాతావరణం మెరుగుపర్చాలని సంకల్పించారు.



# విద్యతోనే మనుగడ — ఉర్దూతోనే సంస్కృతి!

- **గంగానగర్ ఉర్దూ మీడియం స్కూల్‌లో విద్యా దినోత్సవం – ఉర్దూ దినోత్సవం ఘనంగా**
- **ముఖ్య అతిథులుగా రామగుండం ఎంఈఓ జింక మల్లేశం, జర్నలిస్ట్ పారుపల్లి రాజలింగం**

**పెద్దపల్లి, నవంబర్ 11 (డీడీ9 వార్త):**

పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం గంగానగర్‌లోని యం.పి.పి.ఎస్ ఉర్దూ మీడియం పాఠశాలలో ప్రపంచ ఉర్దూ దినోత్సవం మరియు జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖాధికారి జింక మల్లేశం, ప్రత్యేక అతిథిగా సీనియర్ పాత్రికేయులు పారుపల్లి రాజలింగం హాజరయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నికత్ ఫాతిమా అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని జాతీయ విద్యా దినోత్సవం, మహ్మద్ ఇక్బాల్ జయంతి సందర్భంగా ప్రపంచ ఉర్దూ దినోత్సవంను జరుపుకున్న సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ జింక మల్లేశం మాట్లాడుతూ... విద్య సమాజ అభివృద్ధికి మూలాధారం. మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యా వ్యాప్తికి చేసిన సేవలు అమూల్యమైనవి. విద్యార్థులు వారిని స్ఫూర్తిగా తీసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు.

**సీనియర్ పాత్రికేయులు పారుపల్లి రాజలింగం మాట్లాడుతూ...**

ప్రాథమిక విద్యారంగంలో ఉపాధ్యాయుల కృషి అమోఘం. విద్యార్థుల్లో క్రమశిక్షణ, సృజనాత్మకతను పెంపొందించడం ఉపాధ్యాయుల బాధ్యత. ఈ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నికత్ ఫాతిమా అందిస్తున్న సేవలు ప్రశంసనీయమైనవి అని పేర్కొన్నారు. విద్యార్థులు విద్య ప్రాముఖ్యతపై ప్రసంగాలు, పాటలు, నాటికలు, నినాదాలతో సభను అలరించారు. అనంతరం అతిథులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో యస్.ఎం.సి చైర్మన్ సద్దాం హుస్సేన్, ఎపిపీసీ చైర్మన్ పరిపూర్ణ, ఉపాధ్యాయులు నీలిమ, ఆర్ట్స్ మరియు క్రాఫ్ట్ టీచర్లు, స్కౌట్స్, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.






# వారం రోజులుగా నిలిచిన జనన–మరణ ధ్రువపత్రాల సేవలు

- **సర్వర్ స్తంభనతో ప్రజలు సతమతం!**
- **సత్వర చర్యలు తీసుకోవాలని సిడిఎంఏ కి విజ్ఞప్తి చేసిన మద్దెల దినేష్**

**పెద్దపల్లి, నవంబర్ 11 (డీడీ9 వార్త):**



రాష్ట్రవ్యాప్తంగా జనన-మరణ ధృవీకరణ పత్రాల సేవలు పూర్తిగా స్థంభించాయి. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో వారం రోజులుగా సర్వర్ డౌన్ కారణంగా జనన, మరణ ధ్రువపత్రాల జారీ నిలిచిపోయింది. దీనివల్ల అత్యవసరంగా ధ్రువపత్రాలు అవసరమున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్, మంగళవారం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ మరియు డైరెక్టర్ (సిడిఎంఏ), ప్రిన్సిపల్ సెక్రటరీ, జిల్లా కలెక్టర్ కు లేఖ రాసి తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

దినేష్ మాట్లాడుతూ... మున్సిపల్ సిబ్బంది 'సర్వర్ డౌన్' అనే కారణం చెబుతూ ప్రజలను వెనక్కి పంపుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలలో ఇదే పరిస్థితి నెలకొంది. ఇతర శాఖల వెబ్‌సైట్లు సజావుగా నడుస్తుండగా, ఒక్క జనన-మరణాల సర్వర్ మాత్రమే ఆగిపోవడం విచిత్రం అని విమర్శించారు. ప్రజలకు అవస్థలు కలిగించే ఇలాంటి సాంకేతిక లోపాలను వెంటనే పరిష్కరించి సేవలు యథావిధిగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

# బిఆర్ఎస్ పార్టీ మహా ధర్నా

- **చర్ల లో సాయిబాబా గుడి రోడ్డు పనులు వెంటనే మొదలు పెట్టాలి.**
- **బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు**

**చర్ల, నవంబర్ 11 ( డిడి 9 వార్త)**

చర్ల మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు ఆధ్వర్యంలో సాయిబాబా గుడి రోడ్డు పనులు వెంటనే మొదలు పెట్టాలని మహా ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దొడ్డి తాతారావు మాట్లాడుతూ చర్ల బస్టాండ్ ఎదురుగా ఉన్న సాయిబాబా గుడి, జూనియర్ కాలేజీ రోడ్డు నిర్మాణానికి గత జనవరిలో 1 కోటి 10 లక్షల రూపాయలతో రోడ్డుకి అధికారులు అనుమతినిచ్చారు. ఏడు నెలల క్రితం బిఆర్ఎస్ పార్టీ రోడ్డు పనులు వెంటనే చేపట్టాలని ధర్నా చేయడం జరిగింది. దానికి స్పందించి హడావిడిగా జూన్ 27 న ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు శంకుస్థాపన చేసారన్నారు. రోడ్డు నిర్మాణానికి అనుమతులు పొంది సంవత్సర కాలం గడిచినా, శంకుస్థాపన చేసి 6 నెలలు గడిచినా ఇంత వరకు దాన్ని పట్టించుకున్న వారే లేరు ఇది ప్రభుత్వ వైఫల్యమా లేక కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా అని ప్రశ్నించారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలతో అనేక అబద్ధాలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని ఇప్పుడు ప్రజాప్రతినిధులు శంకుస్థాపనలతో మోసం చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ఏ వర్గానికి సంబంధించిన ప్రజలకు న్యాయం చేయడంలేదని అన్నారు. తక్షణమే రోడ్డు పనులు ప్రారంభించని ఎడల నిరాహార దీక్షకు కూడ వెనుకాడబోమని ప్రభుత్వానికి తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్, దినసరపు భాస్కర్ రెడ్డి, పంజా రాజు, కాకి అనిల్, కోంభత్తిని రాము, తడికల బుల్లెబ్బాయి, తుర్రం రవికుమార్, గోరంట్ల వెంకటేశ్వరరావు, కట్టం కన్నారావు, అంబోజి సతీష్, కారం కన్నారావు, కేప గణేష్, సంతపూరి సతీష్, ఎడ్ల రామదాసు, బట్ట కొమరయ్య, గాదంశెట్టి కిషోర్, యన్నమూరి సృజన్, కుకడపు సాయి, చెన్నుమల్ల వంశి, తడికల వెంకటేశ్వర్లు, సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.





# అఖిలభారత అయ్యప్ప చిన్ముద్ర సేవా ట్రస్టు ఆధ్వర్యంలో కమిటీ ఎన్నిక...

**కరకగూడెం/నవంబర్ 11 డి డి 9 వార్త .**

మండలంలోని అయ్యప్ప స్వాములు ఆధ్వర్యంలో నేషనల్ జాయింట్ సెక్రెటరీ ఢిల్లీ రాందాస్ , జోనల్ సెక్రటరీ గుమ్మడ వెల్లి శ్రీనివాస్ , నేషనల్ ఈసీ మెంబర్ చందా మధుగారు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఢిల్లీ ఏడుకొండలు విరి అధ్యక్ష ఎన్నిక జరిగింది. ఈ ఎన్నికల్లో 200 మంది అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు. అయ్యప్ప స్వాములు ఆధ్వర్యంలో అధ్యక్షులుగా కరకగూడెం గ్రామానికి చెందిన సిరిశెట్టి కమలాకర్ గారిని మండల అధ్యక్షులుగా, మండల ఉపాధ్యక్షులు బిర్ర విష్ణు, ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వెల్లు సోమిరెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు సోయం శ్రీను , గుమ్మడవెల్లి కృష్ణ , నందిగామ ప్రసాదు సలగు బిక్షపతి ,మిట్టపల్లి శంకరయ్య అఆతే సారయ్య. అతే విష్ణు గోగు వెంకట్ దొంతు వెంకన్న ఆకుల నాగరాజు కోడెమ్ మధు పడిగ సమ్మయ్య గందర్ల సతీష్ మరియు అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు..

# మానసిక ధైర్యమే నిజమైన బలం!!

- **సమస్యలు పంచుకోవడం బలహీనత కాదు — ధైర్యానికి సంకేతం**
- **ఒత్తిడిని ఎదుర్కొని నిలబడగలిగితేనే నిజమైన పోలీస్ — సీపీ అంబర్ కిషోర్ ఝా**
- **పోలీసు సిబ్బందికి వ్యక్తిగత భద్రత, ప్రవర్తనా నియమావళిపై అవగాహన**



**పెద్దపల్లి, నవంబర్ 11 (డీడీ9 వార్త):**

పోలీస్ శాఖ సిబ్బంది నిరంతరం ప్రజా సేవలో, నేర నిరోధక కార్యక్రమాల్లో నిమగ్నమై అధిక ఒత్తిడిలో పనిచేస్తున్న నేపథ్యంలో — సిబ్బందిలో వ్యక్తిగత భద్రత, మానసిక స్థైర్యం, స్వీయ క్రమశిక్షణ, ప్రవర్తనా ప్రమాణాలపై అవగాహన పెంపొందించే కార్యక్రమంను కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ... తమ సమస్యలను నమ్మకంగా పంచుకోవడం, అవసరమైతే సహాయం కోరడం బలహీనత కాదు.

**అది మానసిక ధైర్యానికి సంకేతం.**

పోలీస్ సిబ్బంది విధుల్లో ఒత్తిడి ఉన్నప్పటికీ ప్రశాంతత, సహనం పాటించాలి. సహచరుల మధ్య పరస్పర గౌరవం, ప్రజలతో మర్యాదపూర్వక వ్యవహారం అవసరం, అని సూచించారు. పోలీసులు సమాజానికి ఆదర్శంగా నిలవాలంటే వ్యక్తిగత స్థాయిలో క్రమశిక్షణ, ప్రవర్తనా ప్రమాణాలు అత్యంత అవసరం. అవగాహన సమావేశంలో



నిపుణులు సిబ్బందికి ఒత్తిడి నియంత్రణ, మానసిక ఆరోగ్యం, కౌన్సిలింగ్ ప్రాముఖ్యత, కుటుంబ సమతౌల్యం, సేవా స్ఫూర్తి వంటి అంశాలపై మార్గదర్శకాలు అందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) శ్రీనివాస్, ఎంవిఐ సంతోష్ రెడ్డి, ఏసీపీలు నాగేంద్ర గౌడ్, ప్రతాప్, సైకాలజిస్ట్ శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ భీమేష్, ఆర్ఐ దామోదర్, హరీష్, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# పేద ప్రజల అభివృద్దే ధ్యేయం

**చర్ల, నవంబర్ 11 (డిడి 9 వార్త )**

చర్ల మండలంలోని తేగడ పంచాయతీ లో గల జంగాలపల్లి గ్రామస్తులు సిపిఐ పార్టీ పట్ల ఆకర్షితులై మంగళవారం సిపిఐ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు, సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు అడగర్ల తాతాజీ, మండల కార్యదర్శి నుప పోతయ్య, సహాయ కార్యదర్శులు కోటి ముత్యాలరావు, చల్లా లక్ష్మీనారాయణ, మండల ఆర్గనైజర్ ఎస్ కె జాకీర్ హుస్సేన్, మండల కార్యవర్గ సభ్యులు, కోడి రెక్కల రాజారావు, ఉప్పులూరి నాగరాజు, ఉప్పులూరి వెంకట నరసమ్మ, కోట శంకర్ సమక్షంలో 35 కుటుంబాలు సిపిఎం నుండి సిపిఐ లో చేరారు. ఈ సందర్భంగా కల్లూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈరోజు పెద్ద ఎత్తున జంగాలపల్లి గ్రామం నుండి 35 కుటుంబాలు సిపిఐ లో చేరటం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా చేరిన వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కమ్యూనిస్టు పార్టీ అంటేనే నలుగురికి ఆదర్శంగా నిలవాలని, కమ్యూనిస్టు పార్టీ నిత్యం పేద ప్రజల అభివృద్ధి కై ప్రజలతో మమేకమై ముందుకు సాగుతుందని అందుకే కమ్యూనిస్టు పార్టీ పుట్టి వందేళ్ళయినా చెరగని ముద్ర వేసుకుందని ఈ వందేళ్ళ చరిత్ర కలిగిన సిపిఐ పార్టీ శత జయంతి ఉత్సవాలు డిసెంబర్ 26న ఖమ్మం లో జరుపుకోవాలని ఈ భారీ బహిరంగ సభకు దేశ నలుమూలల నుండి 5 లక్షల మంది 45 దేశాల నుంచి ప్రతినిధులతో పెద్ద ఎత్తున భారీ బహిరంగ సభ జరగబోతుందని ఈ సందర్భంగా తెలిపారు. వానరాశి సారయ్య, వానరాశి జంపయ్య ఆధ్వర్యంలో వానరాశి సమ్మక్క, భద్రమ్మ, వెంకన్న, రంబాయమ్మ, బాబు, సారమ్మ, ధనలక్ష్మి, వెంకటయ్య, సమ్మక్క, సిరిగిరి, రాంబాబు, పద్మ, పెద్దిరాజు, సుశీల, సాయిలు, పోచమ్మ, గగనం రాజు.,లక్ష్మీ, బాబు, రజిత, సమ్మక్క, చింతల నరసింహం, భాగ్యలక్ష్మి, రాజు, లక్ష్మీ, హరికృష్ణ, ఈశ్వరి, వానరాశి కృష్ణ, లక్ష్మి, రమేష్, అనూష, సిరిపాటి అచ్చయ్య, పెంటమ్మ, ముత్యాలు., లక్ష్మీ, మల్లేష్, నాగ దుర్గ, సుబ్బారావు, రేణుక, రేవెల్లి వీరబాబు, జ్యోతి, తూర్పాటి రాములు, ఎల్లమ్మ, రవి, సరిత, చింతల నాగేష్, కళ్యాణి, మణెమ్మ, శంకర్, నాగమణి, వానరాశి సురేష్, భాగ్యలక్ష్మి, శంకర్, సాయమ్మ, గగనం శివాజీ, మిర్యాల సమ్మయ్య, సమ్మక్క తదితరులు పార్టీలో చేరారు.



# ట్రినిటీలో జాతీయ విద్యా దినోత్సవం ఘనంగా

- **విద్యతోనే సమాజ అభివృద్ధి సాధ్యం — ప్రిన్సిపల్ యుగంధర్**
- **మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా నిర్వహణ**

**పెద్దపల్లి, నవంబర్ 11 (డీడీ9 వార్త):**



స్థానిక మార్కండేయ కాలనీలోని ట్రినిటీ డిగ్రీ కళాశాలలో భారతదేశ తొలి కేంద్ర విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ప్రోగ్రామ్ అధికారి మహ్మద్ తాజుద్దీన్ బాబా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ కే. యుగంధర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

**విద్యతోనే సమాజం అభివృద్ధి చెందుతుంది.**

స్వాతంత్ర్యం రాకముందు భారతదేశంలో విద్యా వ్యవస్థ చాలా వెనుకబడి ఉండేది. స్వాతంత్ర్యం తరువాత అమలు చేసిన విద్యా విధానాల వలన దేశం అభివృద్ధి దిశగా పయనిస్తోంది. భవిష్యత్తులో ఉన్నత స్థానాలు సాధించాలంటే మూఢనమ్మకాలను విడనాడి విద్యాభ్యాసం తప్పనిసరి అని విద్యార్థులను ఉద్దేశించి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రముఖ కవి, గాయకుడు తెలంగాణ అందెశ్రీ ఆత్మకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం రమేష్, సంతోష్, రాకేష్, స్వప్న, కుమార్, భరత్, అనుష, రాజ్‌కుమార్ తదితరులు, వాలంటీర్లు మరియు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అమ్మవారి విగ్రహం తరలింపు చట్ట విరుద్ధం!

- **హిందూ మనోభావాలను దెబ్బతీసిన ఎన్టీపీసీ యాజమాన్యం**
- **ఆలయ అవశేషాలపై సౌర ప్రాజెక్టు పనులు**
- **హిందూ ఐక్యవేదిక హెచ్చరిక — ఇక మౌనంగా ఉండం!**



**పెద్దపల్లి, నవంబర్ 11 (డీడీ9 వార్త):**

రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని ఎన్టీపీసీ యాజమాన్యం చర్యలు హిందూ మనోభావాలను తాకేలా మారాయి. ఇటీవల ఎన్టీపీసీ సోలార్ ప్లాంట్ పక్కన వాటర్ స్టోరేజ్ చెరువు తవ్వకాల్లో పురాతన అమ్మవారి విగ్రహం వెలుగుచూసింది. అయితే, విగ్రహం బయటపడిన వెంటనే యాజమాన్యం మరియు కాంట్రాక్టర్ చట్టాన్ని పక్కనబెట్టి, అధికారులకు తెలపకుండా విగ్రహాన్ని అక్రమంగా తరలించారని హిందూ ఐక్యవేదిక నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందూ మనోభావాలను గౌరవించి ఆ విగ్రహ స్థలంలోనే అమ్మవారి ఆలయం నిర్మించాలి. లేకపోతే హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు ప్రారంభిస్తాం, అని హిందూ ఐక్యవేదిక నాయకులు హెచ్చరించారు. ఎన్టీపీసీ గతంలో కూడా ఇలాగే పలు గ్రామాల భూములు సేకరించే సమయంలో అనేక ఆలయాలు, చెరువులు మాయం అయ్యాయి. మళ్లీ అలాంటి తప్పిదాలు పునరావృతం అవుతున్నాయి. ఈ కార్యక్రమంలో హిందూ ఐక్యవేదిక నాయకులు ఇస్సంపల్లి వెంకన్న, బండి సమ్మన్న, తన్నీరు రాకేష్, కాంతాల సంతోష్ రెడ్డి, గోలివాడ శ్రీకాంత్, ఇదునూరి వెంకటేష్, మేకల సదానందం, గాండ్ల ధర్మపురి, కందుల సంధ్యారాణి, కొండపర్తి సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.





# చెత్త.. బురద.. చీకటిలో ప్రజల ప్రయాణం!

- **అధ్వాన్నంగా మారిన 1-ఇంక్లైన్ రైల్వే అండర్ బ్రిడ్జ్ రోడ్డు**
- **లైట్లు వెలగవు.. రోడ్డు బురదలో మునిగింది**
- **సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యంపై సిపిఐ, ఏఐటీయుసి ఆగ్రహం**

**పెద్దపల్లి, నవంబర్ 11 (డీడీ9 వార్త):**

సింగరేణి ఆర్జీ-1 ఏరియాలోని జిడికె 1ఇంక్లైన్ రైల్వే అండర్ బ్రిడ్జ్ రోడ్డు పూర్తిగా అధ్వాన్న స్థితికి చేరింది. రోడ్డు పక్కన చెత్త కుప్పలు, రోడ్డు మీద బురద నీరు, రాత్రిపూట వెలగని లైట్లతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్, ఏఐటీయుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎ. గౌస్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ... రోడ్డు శుభ్రంగా ఉండే విధంగా వెంటనే ఆర్జీ-1 యాజమాన్యం తగిన చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. గత కొన్ని నెలలుగా 8 ఇంక్లైన్ కాలనీకి వెళ్లే ప్రధాన నీటి పైపులు లీక్ అవడంతో రోడ్డు అంతా బురదగా మారిందని, దీని వల్ల వాహనదారులు జారిపడి ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే రోడ్డు పక్కన చెత్త కుప్పలు పేరుకుపోయి దుర్వాసన వ్యాపిస్తున్నా యాజమాన్యం పట్టించుకోవడం లేదని విమర్శించారు. రాత్రిపూట లైట్లు వెలగకపోవడం వల్ల ప్రమాదాలు మరింత పెరుగుతున్నాయని పేర్కొన్నారు.

# మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు చిరస్మరణీయం: ఎంఈఓ డి.స్వామి

**నిజామాబాద్, నవంబర్ 11 (డీడీ9 వార్త) :**

జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా భీమ్‌గల్ బాలికల ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ భీమ్‌గల్ - వేముగల్లూ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలో మండల విద్యాధికారి డి. స్వామి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన భారత తొలి విద్యా శాఖా మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ యొక్క గొప్ప సేవలను, దూరదృష్టిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్య అనేది కేవలం అక్షరాలు నేర్చుకోవడం




కాదు, మనిషిని సంపూర్ణంగా తీర్చిదిద్దే సాధికారతనిచ్చే శక్తి అని ఉద్ఘాటించారు. ప్రతి విద్యార్థి తమ భవిష్యత్తు లక్ష్యాలను సాధించేందుకు అంకితభావంతో కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. విద్య యొక్క ప్రాముఖ్యత, సాధికారత ఆవశ్యకతపై 9వ, 10వ తరగతి విద్యార్థినులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పడల పురందర్ మాట్లాడుతూ.. గ్రామీణ విద్యార్థుల్లో విద్యా పట్ల చైతన్యం పెంచడానికి తమ క్లబ్ తరఫున ఇలాంటి కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థినులకు లయన్స్ క్లబ్ సభ్యులు వైస్ ప్రెసిడెంట్ హన్మాండ్లు, ట్రెసరార్ ఎడ్ల శేఖర్, సెక్రటరీ గజ్జెల చైతన్య తదితరులు బహుమతులు, ప్రశంస సర్టిఫికెట్లను అందజేశారు.

# వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ లోకి భారీ చేరికలు

- **కాంగ్రెస్ అవలంబిస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన కార్యకర్తలు..**
- **నిరుపేదలకు పక్కాగృహాలు అందించేందుకు ప్రభుత్వం సంసిద్ధంగా ఉంది .**
- **:పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

**ఆళ్లపల్లి నవంబర్ 11 డి డి. 9 వార్త (ప్రతినిధి )**



మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుండి చేరిన 150 మంది కార్యకర్తలు కాంగ్రెస్లో చేరడం జరిగిందని పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. తొలుత మండల కేంద్రంలోని కొమ్ముగూడెం గ్రామంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశం అధ్యక్షులు పాయం రామనరసయ్య, పడిగ సమ్మయ్యల అధ్యక్షతన జరిగింది. అనంతరం మండల పరిధిలోని తిర్లాపురం గ్రామానికి చెందిన సూరయ్య, తునికిబండల గ్రామానికి చెందిన మండల కిసాన్ అధ్యక్షులు మోకాళ్ళశేఖర్ల ఆధ్వర్యంలోని 150 మంది కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కండువాకప్పి వారిని పార్టీలోకి సావధానంగా ఆహ్వానించారు. అనంతరం చేరికల సమావేశంలో ఎమ్మెల్యే పాయంవెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో అభివృద్ధి సంక్షేమం పరుగులు తీస్తుందని కొనియాడారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా మంత్రివర్యులు సమాచార, రెవెన్యూ, గృహనిర్మాణశాఖ మంత్రి వర్యులు రాష్ట్ర వ్యవసాయ చేనేత మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, డిప్యూటీ సీఎం ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్కల సారథ్యంలో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో నియోజకవర్గంలోని 07 మండలాల్లో అభివృద్ధి సంక్షేమం కార్యక్రమాలు వేగవంతం అవుతాయని, అటవీశాఖ అనుమతులు సైతం వస్తాయని చెప్పారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కోప్రచార కమిటీ అధ్యక్షులు వాసం శ్రీకాంత్, మండల యూత్ అధ్యక్షులు వాసం శ్రీనాథ్, ఎస్సీసెల్ అధ్యక్షులు నులకతాటి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ పెండకట్ల పాపారావు, సీనియర్ నాయకులు మహమ్మద్ అతాహర్, బుర్ర వెంకన్న, సుధాకర్, వసంతరావు, తాళ్లపల్లి వెంకన్న, అగ్ని,రాంబాబు, కొరస నాగేశ్వరరావు,గోగ్గల కాంత్, మైనార్టీ సెల్ సయ్యద్ షాబీర్, చిరంజీవి,భాస్కర్, సుతారి కృష్ణ, భరత్, ప్రశాంత్, చంద్రబాబు, మందసాయి, వనపర్తి నాని, ముప్పారు రాము, తోటరాజేష్, బొబ్బిలి రామనరసయ్య, రామారావు, వాసం సుశీల, మాజీ సర్పంచ్ సమ్మక్క,మడతకు మారి, సుగుణ, కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుల నియామకం

**మణుగూరు/నవంబర్ 11 DD9 వార్త:**



బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె టి ఆర్ ఆదేశాల మేరకు భద్రాద్రి జిల్లాలో ఖాళీగా ఉన్న మండల, పట్టణ అధ్యక్షులను నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ప్రకటించారు.నియమితులైన వారిలో చుంచుపల్లి రాజేష్,యాకయ్య, సుజాతనగర్ సత్యన్నారాయణ, ఇల్లందు టౌన్ అబ్దుల్ జబ్బార్,జూలూరుపాడు రామ్మూర్తి ఉన్నారు.

కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు బూత్ స్థాయి నుంచి పోరాటం చేస్తామని ఆయన స్పష్టం చేశారు.



# ఫీల్డ్ సిబ్బంది సమన్వయంతోనే పథకాల విజయవంతం : ఎంపీడీవో శ్రీనివాస్

**బోధన్, నిజామాబాద్ జిల్లా, నవంబర్ 11 (డీడీ9 వార్త) :**

ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా అమలు కావాలంటే క్షేత్రస్థాయి సిబ్బంది సమన్వయంతో పని చేయాలని సాలూర ఎంపీడీవో శ్రీనివాస్ స్పష్టం చేశారు. సాలూర మండల కేంద్రంలో మంగళవారం మండలంలోని ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లు, ఐకేపీ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన గృహాల నిర్మాణ పురోగతి, యాప్ అప్‌డేషన్‌లో ఎదురవుతున్న సమస్యలు, పనుల వేగవంతతపై చర్యలు వంటి అంశాలపై విస్తృతంగా చర్చ జరిపారు. ఈజీఎస్ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించడంతో పాటు కూలీలకు సకాలంలో వేతనాలు చెల్లించాలన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు యాప్‌లో డేటా అప్‌డేషన్ సక్రమంగా పూర్తి చేయకపోవడం వల్ల పథకాల అమలులో జాప్యం జరుగుతోందని ఇకపై అప్‌డేషన్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీఓ మద్దిలేటి, హౌసింగ్ ఏఈ శివ సాయి, కార్యదర్శులు దయాకర్ రెడ్డి, మల్లేష్ గౌడ్, ఈజీఎస్, ఐకేపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పీఎం ఆవాస్ యోజన సర్వేపై ప్రత్యేక పరిశీలన

**బోధన్, నిజామాబాద్ జిల్లా నవంబర్ 11 (డీడీ9 వార్త) :**

సాలుర మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ సాలుర మండలంలో జరుగుతున్న ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకానికి సంబంధించిన సర్వే పనులను, ఇళ్ల నిర్మాణ పురోగతిని మంగళవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. లబ్ధిదారులను ఎంపిక చేసే విధానం సర్వే వివరాలు నమోదు చేయడంలో ఉన్న కచ్చితత్వం, అసంపూర్తిగా ఉన్న ఇళ్ల నిర్మాణ దశలను ఆయన స్వయంగా తెలుసుకున్నారు. సర్వే పనులలో ఎలాంటి తప్పులు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చూడాలని ఆయన సిబ్బందిని సూచించారు. అయన వెంట సాలూర గ్రామ పంచాయతీ ఇంచార్జి కార్యదర్శి దయాకర్ రెడ్డి ఉన్నారు.



# సింగరేణి ఏరియా ఆసుపత్రిలో సూపర్ స్పెషాలిటీ మెడికల్ క్యాంపు

- **ఓమెగా హాస్పిటల్ నిపుణుల వైద్య సేవలు – నవంబర్ 16న రామగుండంలో**

**పెద్దపల్లి, నవంబర్ 11 (డీడీ9 వార్త):**
సింగరేణి కోలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్) రామగుండం ఏరియా ఆసుపత్రిలో నవంబర్ 16వ తేదీ ఆదివారం నాడు సూపర్ స్పెషాలిటీ మెడికల్ క్యాంపు నిర్వహించబడనుంది. ఈ క్యాంపులో ఓమెగా హాస్పిటల్ నిపుణులు హృదయ (కార్డియాలజీ), నాడీ (న్యూరాలజీ), మూత్రపిండ (నెఫ్రాలజీ), మూత్ర (యూరాలజీ) సంబంధిత వ్యాధులపై ప్రత్యేక వైద్య సేవలు అందించనున్నారు.

రామగుండం ఏరియా పరిధిలోని ఆర్జీ-1, ఆర్జీ-2, ఆర్జీ-3, ఏఎల్‌పీ మైన్స్ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, అలాగే సి పి ఆర్ ఎం ఎస్ సి ఈ మరియు సిపిఆర్ఎంస్‌ఈ కార్డు కలిగిన రిటైర్డ్ ఉద్యోగులు ఈ ఉచిత వైద్య శిబిరం ద్వారా లబ్ధి పొందవచ్చు.

నమోదు ప్రక్రియ నవంబర్ 12, 2025 నుండి ఏరియా ఆసుపత్రి వద్ద ప్రారంభమవుతుంది.

నమోదు చేసుకున్న వారికి మాత్రమే వైద్య సలహా కల్పించబడుతుంది.

అన్ని మైన్స్, ఓపెన్‌కాస్ట్‌లు, విభాగాల ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సింగరేణి యాజమాన్యం కోరింది.





# మౌలానా అబుల్ కలాం సేవలు చిరస్మరణీయం

- **అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి( లోకల్ బాడీస్ )**

**భూపాలపల్లి నవంబర్ 11( డిడి 9 వార్త )**
మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు చిరస్మరనీయమని స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి అన్నారు. భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137 వ జయంతి సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవంగా నిర్వహించుకుంటున్న నేపథ్యంలో మంగళవారం ఐడిఓసి కార్యాలయ సమావేశం హాలులో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడిగా, కేంద్ర తొలి విద్యాశాఖ మంత్రిగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశానికి అందించిన సేవలు చి రస్మరణీయమని అన్నారు. మౌలానా అరబిక్, ఇంగ్లీష్, ఉర్దూ, హిందీ, పర్షియన్, బెంగాలీ తదితర అనేక భాషల్లో ప్రావీణ్యత ఉందన్నారు. హిందూ, ముస్లింల ఐక్యత ఆధారంగా ఆల్ బలగ్ అనే పత్రికను ప్రారంభించి భారత జాతీయ వాదిగా పేరుగాంచారన్నారు. ఆజాద్ ఖిలాఫత్ ఉద్యమం ద్వారా ముస్లిం కమ్యూనిటీలో బ్రిటిష్ వ్యతిరేక భావాలు పెంచి అన్ని వర్గాల ప్రజలు స్వాతంత్రోద్యమంలో పాల్గొనేలా కీలకపాత్ర పోషించారని తెలిపారు. దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా 11 ఏళ్ల పాటు పనిచేసిన మౌలానాకు మరణాంతరం 1992లో భారతరత్న పురస్కారం లభించిందన్నారు. విద్య లేకుండా దేశం అభివృద్ధి చెందదని, విద్య స్వాతంత్రానికి రెండో రూపముగా పేర్కొన్న మౌలానా భారత విద్యావ్యవస్థకు బలమైన పునాదివేసిన మహానుభావుడని ఆయన సేవలను కొనియాడారు.

ఈ కార్యక్రమంలో డిఈఓ రాజేందర్, బిసి సంక్షేమ అధికారి ఇందిర, ఆర్ అండ్ బి ఈ ఈ రమేష్, ఏఓ మురళీధర్, పర్యవేక్షకులు అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

# మౌలానా అబ్దుల్ కలాం జయంతి వేడుకలను పాఠశాల్లో నిర్వహించాలి

- **అధికారికంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులతో జయంతి వేడుకలు చేపట్టాలి**
- **:కోఆప్షన్ సభ్యులు షేక్ రహీం**

**ఆళ్లపల్లి నవంబర్ 11 డి డి 9 వార్త (ప్రతి-నిధి)**

తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో అధికారికంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలను పాఠశాలలో నిర్వహించాలని, అధికారికంగా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోఆప్షన్ సభ్యులు షేక్ రహీం విజ్ఞప్తిచేశారు. అబ్దుల్ కలాం భారత జాతీయోద్యమంలో ప్రముఖపాత్ర పోషించారని కొనియాడారు.మౌలానా అబ్దుల్ కలాం 1888 నవంబర్ 11న మక్కాలో జన్మించారని, తల్లి ఆలియా, తండ్రి మౌలానా ఖైరుద్దీన్, ఆజాద్ అసలు పేరు అబుల్ కలాం మొహిద్దీన్ ఖైరుద్దీన్ చిన్ననాటనే అరబిక్, పర్షియన్, టర్కిష్, ఉర్దూభాషలలో ఆజాద్ మంచి పాండిత్యం సంపాదించారని గుర్తు చేశారు. తన 12వ ఏట నైరంగ్‌ఎఆలం.పత్రికను వెలువరించారని,13వ ఏటన అద్భుత సాహిత్య విమర్శను సృజియించి విద్యాగని సలక్షణ శోభితుడు, మహాకవి, సాటిలేని విద్వాంసుడుగా ప్రశంసలందుకున్నారని ఆకాంక్షించారు.1904లో జరిగిన అఖిల



భారత ముస్లిం విద్యాసదస్సులోని అఖిల భారతముస్లిం పత్రికా సంపాదక సమావేశాల్లో పాల్గొనడం ఆజాద్ ప్రజాజీవితంలో ప్రవేశించారని, తొలుత ముస్లింలీగ్ ఆలోచనలతో బయలుదేరిన, పరాయి పాలనకు స్వస్తి పలకాలంటే సాయుధ పోరాటమే శరణ్యమని భావించి, పలు విప్లవ సంఘాలను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు.1920 జనవరిలో మహాత్మాగాంధిని కలుసుకున్న తర్వాత తన విప్లవ బాటనువీడి అహింసామార్గం చేపట్టారు. అబుల్ కలాం పలు గ్రంథాలను వ్రాస్తూ, ప్రచురించి మహకవిగా పేరొందారని,జాతీయ విద్యాదినోత్సవ వేడుకలుగా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం విజ్ఞానానికి,విద్యకు ప్రశంసలు తొలిమెట్టన్నారు.




# మానవత్వం చాటుకున్న షైన్ హై స్కూల్ మానేజ్మెంట్, విద్యార్థులు

- **ఆదరణ ఫౌండేషన్ కు నిత్యావసర సరుకుల అందజేత**

**బోనకల్,నవంబర్11,(డిడి9 వార్త):**
షైన్ హై స్కూల్ మానేజ్మెంట్,ఉపాధ్యాయులు, విద్యార్థులు మరొక్కసారి వారి విశాల హృదయాన్ని, సహాయక తత్వాన్ని చాటుకున్నారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆధరణ ఫౌండేషన్ లో వున్న వృద్ధులకు, మతిస్థిమితం లేని వారికి షైన్ స్కూల్ మేనేజ్మెంట్ బియ్యం, నూనె,టిఫిన్ సామాగ్రి,కూరగాయలు, పండ్లు,వంటి నిత్యావసర వస్తువులు అందించారు.ఈ సందర్భంగా కరెస్పాండంట్ అన్సార్ పాషా మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి సహకరించిన తల్లిదండ్రులకి ధన్యవాదములు తెలిపారు,ఆదరణ ఫౌండేషన్ నడుపుతున్న నిస్సిని అభినందించారు.ఈ కార్యక్రమంలో కరెస్పాండంట్ అన్సార్ పాషా,డైరెక్టర్ లాల్ మహమ్మద్,ప్రిన్సిపాల్ శ్వేత,అడ్మినిస్ట్రేషన్ నాగేశ్వరావు,ముస్తఫా పాల్గొన్నారు.



# ఏదైనా జరుగ రానిది జరిగిన కూడా మనకెందుకు అంటారా?

**ఆదిలాబాద్ జిల్లా, నవంబర్ 11(డి డి 9 వార్త):-**

నాకేంటి... నాకెందుకు... నిర్లక్ష్యం పదాలకు ధర్పణం పట్టినట్లు గా ఉంటుంది బోథ్ వ్యవస్థ (అభివృద్ధి ) వార సంత లో... మరుగుదోడ్లు... మూత్ర శాలల సంగతి పెరుమాండ్ల కెరుక కానీ... ఫుల్లు రద్దిగా ఉండే అంగడిలో విచ్చల విడిగా తిరిగే ఈ పశువుల కట్టడి ముచ్చటెందో ద జరంత కూడా అర్థం కాదు మరి. తై బజార్ వేలం వేషామా... లచ్చ లకు లచ్చలు కొత్తలు వచ్చాయా లేదా... వార సంత సమస్య ల గూర్చి ఎన్నో మార్లు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా & సోషల్ మీడియా లో వచ్చింది. అధికార & ప్రతి పక్ష పార్టీ ల వారు, అధికారులు, VDC వారు, మేధావులు, నాయకులు అందరూ చూశారు. ప్రత్యేక్షంగా... పరోక్షంగా.. అందరికి తెలుసేనేమో... ముహూర్త బలం రావటం లేదేమో... లేదా కోట్ల రూపాయల ఫండ్ రావాలేమో... లేదా చాలా పెద్ద స్థాయి లో పైరవి జరగాలేమో... లేకుంటే పర్మిషన్ రావాలేమో... అడిగే బాధ్యత ఎవరిది... పరిష్కారం చూయించే బాధ్యత ఎవరిది... ఏదైనా జరగరానిది జరిగితే....? మనకెందుకు... అంటారా..?



# సోయా కొనుగోలు కేంద్రంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**బోధన్, నిజామాబాద్ జిల్లా నవంబర్ 11 (డీడీ9 వార్త) :**
బోధన్ మండలం చిన్నమావంది గ్రామంలోని సోయాబీన్ కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ లు కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ పర్యవేక్షణలో కలెక్టర్ కేంద్రంలో రైతులకు అందుబాటులో ఉన్న వసతులు, సోయాబీన్ పంట నాణ్యత, తేమ శాతాన్ని పరిశీలించి అధికారులకు ముఖ్య సూచనలు చేశారు. పంట ఉత్పత్తులు తెచ్చిన వెంటనే తేమ 12 శాతానికి లోబడి ఉంటే ఆలస్యం చేయకుండా వెంటనే తూకం వేయించి సేకరించిన పంటను జాగ్రత్తగా సీడబ్ల్యూసీ గోదాములకు తరలించాలని ఆదేశించారు. రైతులకు నిర్ణీత గడువు లోపు బిల్లుల చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. మొక్కజొన్న, సోయాబీన్ సేకరణకు పట్టా రైతు బయోమెట్రిక్ వేలి ముద్ర తప్పనిసరి అనే నిబంధన వల్ల ఇబ్బందులు పడుతున్నామని కౌలు రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, దీనిపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని, సడలింపు కోసం మరోమారు కోరతామని వారికి హామీ ఇచ్చారు. కలెక్టర్ వెంట మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ మహేష్, వ్యవసాయ అధికారి సంతోష్, స్థానిక అధికారులు పాల్గొన్నారు.



# నిర్లక్ష్యానికి ప్రాణం ఖరీదు

- మద్యం మత్తులో ప్రమాదం చేసి మహిళ మరణానికి కారణం అయిన వ్యక్తి అరెస్టు
- నిందితుడి అరెస్టు రిమాండ్ కు తరలింపు.
- చట్టం దృష్టిలో ప్రతి ఒక్కరు సమానమే
- - బోథ్ సీఐ గురు స్వామి

**ఆదిలాబాద్ డిడి9 వార్త**

ఆదిలాబాద్ జిల్లా బోథ్ పోలీస్ సబ్‌డివిజన్ పరిధిలోని బజార్హత్నూర్ గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళ ఒకరు దుర్మరణం చెందిన ఘటనలో పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేశారు.వివరాల్లోకి వెళ్తే

నవంబర్ 9, 2025 సాయంత్రం సుమారు 18:30 గంటలకు బజార్హత్నూర్ గ్రామానికి చెందిన చేవుల రత్నమాల (48 సం||) తన కుమారుడు చేవుల లక్ష్మణ్ (22 సం||) తో కలిసి వ్యవసాయ పనులు ముగించుకొని ఎద్దుల బండిపై గ్రామానికి వెళ్తుండగా, అదే సమయంలో నిందితుడు తరడపు ప్రదీప్ కుమార్ , తన వాహనం కారు నంబర్ 23BH5470G ను మద్యం మత్తులో అత్యంత నిర్లక్ష్యంగా, వేగంగా నడుపుతూ, బజార్హత్నూర్ గ్రామ శివారులో ఎద్దుల బండిని ఢీ కొట్టాడు.ఈ ప్రమాదంలో బాధితురాలు చేవుల రత్నమాల గాయాలతో అక్కడికక్కడే మరణించగా, కుమారుడు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. దర్యాప్తు ద్వారా నిందితుడు మద్యం సేవించి వాహనాన్ని నిర్లక్ష్యంగా నడిపినట్లు నిర్ధారణ కావడంతో,




బోథ్ పోలీసు సీఐ గురు స్వామి పర్యవేక్షణలో పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకుని చట్టపరమైన చర్యలు ప్రారంభించారు. పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ — వాహనం నడిపే ముందు మద్యం సేవించడం తప్పించుకోవాలని, అలాంటి నిర్లక్ష్య చర్యలు ప్రాణాంతకమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బోథ్ ఎస్ఐ సాయి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదులను దేశ సరిహద్దులోని ఉరితీయాలి

- ఎన్నో కుటుంబాల పిల్లల ఉసురు తగలడం ఖాయం
- బిజెపి మండల అధ్యక్షులు శ్రీనివాసాచారి

**ఆళ్లపల్లి నవంబర్ 11 డి డి.9 వార్త (ప్రతినిధి )**

భారతదేశ రాజధాని ఢిల్లీలో బాంబు పేలుళ్ల ఉగ్రవాదుల కుట్రలు, దాడులను ప్రతిభారతీయుడు తీవ్రంగా ఖండించాలని, ఉగ్రవాదులను దేశసరిహద్దులోనే ఉరితీయాలని, అనేక కుటుంబాలు మృతి చెంది చిత్రమైన కుటుంబాలు రోడ్డున పడ్డాయని, బిజెపి పార్టీ మండల అధ్యక్షులు తాటికొండ శ్రీనివాసాచారి విచారం వ్యక్తంచేశారు.ఈసందర్భంగా మంగళవారం మాట్లాడుతూ..భారతదేశం హైందవులకు పవిత్ర దేశంగా ఇండియన్ పేరుగాంచిందని కొనియాడారు. భారత దేశంలో అన్ని కులాలు మతాలు సుభిక్షికంగా ఉన్నప్పటికీ, కుల మతాల మధ్య చిచ్చుపెడుతూనే అమాయక ప్రజల ప్రాణాలను బలిగొనడం ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడం,ఉగ్రవాదులకు వెన్నతో



పెట్టిన విద్యగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. భారతదేశంలో ప్రతి పౌరుడు ఉగ్రవాదుల దాడులకు వ్యతిరేకంగా నినాదాలు చేయాలని, ఉగ్రదాడులను సహించేదిలేదని,ఉగ్రవాదుల మూలం స్థావరాలను మట్టికరిపించేలా నినదించాలని పిలుపునిచ్చారు. ఉగ్రచర్యలను ప్రతీభారతీయుడు ఖండించాలని శ్రీనివాసాచారి అన్నారు. ఏదిఏమైనా ఉగ్రవాదులు పెంచిపోషించే సంస్థలను బ్యాన్ చేసి, కట్టుదిట్టమైన కఠినమైన ఆంక్షలు అనువదించి, ప్రత్యేక చర్యలు తీసుకునేలా కేంద్ర ప్రభుత్వం చరుచూపాలని విజ్ఞప్తి చేశారు.

# నవంబర్ 26 ములుగు జిల్లా కేంద్రం లో నిర్వహించే భారత రాజ్యాంగ పరిరక్షణ భారీ ర్యాలీని విజయ వంతం చేయగలరు

- భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి రాష్ట్ర నాయకులు.. జన్ను రవి.

**ఏటూరునాగారం,నవంబర్ 11(డిడి9 వార్త)**

ఏటూరునాగారం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహ ఆవరణలో భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి జిల్లా నాయకులు కర్నె రమేష్ ఆధ్వర్యంలో నవంబర్ 26 వ తారీకున ములుగు జిల్లా కేంద్రం లో జరిగే భారత రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ సన్నాహా సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి రాష్ట్ర నాయకులు జన్ను రవి హాజరై మాట్లాడుతూ,భారత రాజ్యాంగం ప్రమాదంలో పడిందని, జస్టిస్ గావాయ్ పై దాడి, జై భీమ్ నినాదం పై అమిత్ షా చేసిన అనుచిత వాక్యాలు, కేంద్రం మంత్రి లలిత్ సింగ్ పేద వర్గాలపై చేసిన వాక్యాలు క్రిస్టియన్ మైనార్టీలపై, ముస్లిం లపై, దళితుల పై, మహిళల పై జరుగుతున్న దాడులన్నీ భారత రాజ్యాంగాన్ని తీసివేయడానికి చేస్తున్న సాంకేతాలుగా భావిస్తూ కాబట్టి భారత రాజ్యాంగాన్ని పరిరక్సించుకునే అవసరం, పోరాటం రోజురోజుకు పెరుగుతున్నదున భారత రాజ్యాంగన్ని పరిరక్షించే అన్ని రకాల శక్తులు,వివిధ రాజకీయ పార్టీలు, బీసీ, ఎస్ సి , ఎస్ టి, సంఘాలు, వామ పక్ష,ప్రజా సంఘాలు,మహాత్మా జ్యోతి రావుపూలే, డా. బి. ఆర్. అంబేద్కర్,కొమురం భీమ్ వారసులు, ఉద్యోగులు, విద్యార్థులు సకల జనులు ఈ ర్యాలీకి అధిక సంఖ్యలో హాజరై విజయ వంతం చేయగలరని తెలియజేయడం జరిగింది. అనంతరం భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి ఏటూరునాగారం మండల ఇంచార్జ్‌గా దుర్గం లక్ష్మి కాంత్ ను నియమించారు. ఈ కార్యక్రమానికి అతిదులుగా




భారత రాజ్యాంగం పరిరక్షణ సమితి , జిల్లా నాయకులు అలవాలా రాజకుమార్, గుండాల రఘు,భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి జిల్లా నాయకులు మరియు మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు గంపల శివ, మాదిగ జాగృతి జిల్లా కార్యదర్శి వాసంపెల్లి సభశివరావు, అంబేద్కర్ సంఘం ములుగు డివిజన్ అధ్యక్షులు బాసారికాని హరికృష్ణ,మంగపేట మండల అధ్యక్షులు యెంపెల్లి వీరాస్వామి,, ఆదివాసీ సంఘం నాయకులు తాటి నీలాద్రి, చేరుకుల సుకెందర్, తాటి నాగేష్, సోనాప నరేందర్, కమలాపురం గ్రామ అధ్యక్షులు దాసరి బుజ్జి,దళిత సంఘాల నాయకులు పరికి వేణు, యెంపెల్లి రాజు ,పడిదల ప్రభు, సిలివేరు అన్నమయ్య, చప్పిడి రాంబాబు, కొండగొర్ల రాజేష్, అతుకూరి రాంబాబు, తిప్పనపెల్ళి రమేష్, ఎల్లాస్వామి కావిరి నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.



# రోజు రోజుకు పెరుగుతున్న చలి తీవ్రత.. వాతావరణ శాఖ హెచ్చరిక

**బజార్ హత్నూర్,నవంబర్ 11(డి డి వార్త):-**

రోజు రోజుకు పెరుగుతున్న చలి తీవ్రత.. వాతావరణ శాఖ హెచ్చరిక తెలుగు రాష్ట్రాల్లో చలి తీవ్రత క్రమంగా పెరుగుతోంది. సోమవారం తెలంగాణలోని ఆదిలాబాద్ జిల్లాలో 10.4 డిగ్రీలు, ఆసిఫాబాద్ లో 10.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా.. నేటి(మంగళవారం) నుంచి మరింత కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖనిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. పలు జిల్లాల్లో కనిష్ఠంగా 912 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయ్యే అవకాశముందని చెబుతున్నారు. అటు ఏపీలోని విశాఖ, మన్యం జిల్లాలో చలి తీవ్రత పెరిగే ఛాన్స్ ఉందని చెబుతున్నారు.

# ఖబర్దార్ ఉగ్రవాదుల్లారా!

- దేశ స్థైర్యాన్ని దెబ్బతీయలేరు – కందుల సంధ్యారాణి

**పెద్దపల్లి, నవంబర్ 11 (డీడీ9 వార్త):**

ఉగ్రవాద దాడులతో దేశ అభివృద్ధిని అడ్డుకోలేరని రామగుండం బీజేపీ మహిళా నేత కందుల సంధ్యారాణి హెచ్చరించారు. ఢిల్లీ బాంబు దాడి ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, మంగళవారం ఎన్‌టిపిసి మేడిపల్లి సెంటర్‌లో హిందూ సంఘాల ఆధ్వర్యంలో ఉగ్రవాద దిష్టిబొమ్మ దహనం చేపట్టారు. సంధ్యారాణి మాట్లాడుతూ... ముష్కరుల ప్రతి కుట్రను మోడీ ప్రభుత్వం తిప్పికొడుతుంది... ఉగ్రవాదం మెడలు వంచి భూస్థాపితం చేస్తాం అన్నారు. ఢిల్లీ దాడి దిగ్భ్రాంతిని కలిగించిందని, ప్రాణాలు కోల్పోయిన వారికి సానుభూతి, క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి సతీష్ కుమార్, గాండ్ల ధర్మపురి, ఇదునూరి చిరంజీవి, చిలువేరు అంజి, లింగరాజు, శివ ఓర్చు, మేకల నారాయణ, పల్లికొండ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.







# మెడికల్ సీటు సాధించిన సాయివర్ధన్‌కు 'ఐ లవ్ మై విలేజ్' ఫౌండేషన్ అండ

**బోధన్, నిజామాబాద్ జిల్లా నవంబర్ 11 (డీడీ9 వార్త) :**

నిరుపేద కుటుంబం నుంచి వచ్చి ప్రభుత్వ కళాశాలలో విద్యనభ్యసించి అత్యంత ప్రతిభతో మెడికల్ కాలేజీలో సీటు సాధించిన బోధన్ పట్టణం అంబేద్కర్ కాలనీకి చెందిన విద్యార్థి సాయివర్ధన్కు ఐ లవ్ మై విలేజ్ ఫౌండేషన్ భారీగా ఆర్థిక చేయూత అందించింది. సాయివర్ధన్ ఉన్నత విద్య (వైద్య విద్య) పూర్తి చేయడానికి అవసరమయ్యే ట్యూషన్ ఫీజులు, పుస్తకాలు, ఇతర ఖర్చుల కోసం ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎన్నారై పొలాలి నాగేంద్ర ఉదారంగా ఒక లక్ష పదివేల రూపాయలను విరాళంగా ప్రకటించారు. ఈ ఆర్థిక సహాయాన్ని మంగళవారం బోధన్ మండల విద్యా శాఖ అధికారి నాగయ్య చేతుల మీదుగా విద్యార్థికి అందజేశారు.. ఈ సందర్భంగా ఎంఈఓ నాగయ్య మాట్లాడుతూ.. నాగేంద్ర సేవా దృక్పథాన్ని కొనియాడారు. ఇలాంటి సహాయం పేద విద్యార్థులకు గొప్ప ఆత్మవిశ్వాసాన్ని ఇస్తుందని తెలిపారు. సాయివర్ధన్ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కోఆర్డినేటర్ ప్రభావతి, ప్రతినిధి నగేష్ బాబు, ప్రధానోపాధ్యాయుడు బాలచంద్రం, సంజీవ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.




# సింగరేణి ఏరియా ఆసుపత్రిలో సూపర్ స్పెషాలిటీ మెడికల్ క్యాంపు

- **ఓమెగా హాస్పిటల్ నిపుణుల వైద్య సేవలు – నవంబర్ 16న రామగుండంలో**

**పెద్దపల్లి, నవంబర్ 11 (డీడీ9 వార్త):**

సింగరేణి కోలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్) రామగుండం ఏరియా ఆసుపత్రిలో నవంబర్ 16వ తేదీ ఆదివారం నాడు సూపర్ స్పెషాలిటీ మెడికల్ క్యాంపు నిర్వహించబడనుంది. ఈ క్యాంపులో ఓమెగా హాస్పిటల్ నిపుణులు హృదయ (కార్డియాలజీ), నాడీ (న్యూరాలజీ), మూత్రపిండ (నెఫ్రాలజీ), మూత్ర (యూరాలజీ) సంబంధిత వ్యాధులపై ప్రత్యేక వైద్య సేవలు అందించనున్నారు. రామగుండం ఏరియా పరిధిలోని ఆర్జీ-1, ఆర్జీ-2, ఆర్జీ-3, ఏఎల్‌పీ మైన్స్ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, అలాగే సి పి ఆర్ ఎం ఎస్ సి ఈ మరియు సిపిఆర్ఎంన్నఈ కార్డు కలిగిన రిటైర్డ్ ఉద్యోగులు ఈ ఉచిత వైద్య శిబిరం ద్వారా లబ్ధి పొందవచ్చు. నమోదు ప్రక్రియ నవంబర్ 12, 2025 నుండి ఏరియా ఆసుపత్రి వద్ద ప్రారంభమవుతుంది. నమోదు చేసుకున్న వారికి మాత్రమే వైద్య సలహా కల్పించబడుతుంది. అన్ని మైన్స్, ఓపెన్‌కాస్ట్‌లు, విభాగాల ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సింగరేణి యాజమాన్యం కోరింది.

# విద్యార్థులు విధులను తెలుసుకోవడమే అసలైన విద్య

**బోధన్, నిజామాబాద్ జిల్లా నవంబర్ 11 (డీడీ9 వార్త) :**




బోధన్ మండల లీగల్ సర్వీసెస్ కమిటీ (న్యాయ సేవా సంస్థ) ఆధ్వర్యంలో బోధన్ పట్టణంలోని ఇందూరు మోడల్ హైస్కూల్‌లో మంగళవారం న్యాయ సేవా దినోత్సవం సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బోధన్ అదనపు మొదటి శ్రేణి న్యాయమూర్తి ఈసంపల్లి సాయిశివ హాజరయ్యారు. ఆయన విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ... మైనర్ బాలురు, బాలికలు లైసెన్స్ లేకుండా వాహనాలు నడపకూడదని, అలాగే పోక్సో చట్టం గురించి తప్పనిసరిగా అవగాహన పెంచుకోవాలని సూచించారు. పాఠశాలలో గురువులను దైవంతో సమానంగా చూస్తూ మర్యాదపూర్వకంగా మెలగాలని పిలుపునిచ్చారు. ప్రతి విద్యార్థిలో ఒక నైపుణ్యం ఉంటుందని, మార్కులు సాధించడం ముఖ్యమే అయినప్పటికీ సమాజంలోని అన్ని విషయాలపై అవగాహన పెంచుకోవాలని తెలిపారు. కూడలి వద్ద భిక్షాటన చేసే వారిని మానసిక కేంద్రంలో చేర్పించడం ద్వారా వారికి సహాయం చేసిన వారమవుతామని చెబుతూ ప్రతి విద్యార్థి తమ హక్కులతో పాటు విధులను కూడా తెలుసుకోవడమే అసలైన విద్యకు నిర్వచనమని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ జి. శ్యాంరావు, డాక్టర్ పి. సమ్మయ్య, అసిస్టెంట్ గౌవర్నమెంట్ ప్లీడర్ బొగ్గుల రవిందర్, న్యాయ సేవా సంస్థ సభ్యులు, న్యాయవాదులు, సబ్‌ఇన్‌స్పెక్టర్ బాస్కర చారి, ఇందూర్ మోడల్ హైస్కూల్ కరస్పాండెంట్ కొడాలి కిషోర్, హెడ్ మాస్టర్ రామారావు, బోధనా సిబ్బంది, మరియు న్యాయ శాఖ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి,నవంబర్ 11(డిడి9 వార్త) :**



జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మంగళవారం తాడ్వాయి మండలంలోని మక్కా కొనుగోలు కేంద్రం, కృష్ణాజీవాడి గ్రామంలోని వరి కొనుగోలు కేంద్రాలను సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు.రైతులతో ముఖాముఖీగా మాట్లాడిన కలెక్టర్, పంటల ఉత్పత్తి, మార్కెట్ ధరలు, ఆదాయ పరిస్థితులను తెలుసుకున్నారు. మక్క పంట వల్ల వరి పంటతో పోలిస్తే ఎంత లాభం వస్తుందో, సాగు సమయం ఎంత తగ్గుతుందో రైతుల అభిప్రాయాలను సేకరించారు.

రైతులు మాట్లాడుతూ,మక్క పంటతో వరి కంటే ఎక్కువ ఆదాయం వస్తోంది, పంట త్వరగా సిద్ధమవుతోంది అని తెలిపారు.పరిశీలన సందర్భంగా ఒక రైతు తన కుమారుడితో కేంద్రం వద్ద ఉన్నాడు. ఆ బాలుడు పాఠశాలకు ఎందుకు రాలేదని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులకు సూచిస్తూ, పిల్లలను ప్రతిరోజూ పాఠశాలకు పంపడం తల్లిదండ్రుల బాధ్యత పిల్లల భవిష్యత్తు కోసం విద్య అత్యంత ముఖ్యం, అని అన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో తేమ శాతం, మాయిశ్చర్ పరీక్ష, గన్నిసంచులు, హమాలీల లభ్యత వంటి అంశాలపై కలెక్టర్ సమీక్ష జరిపారు. సిబ్బందికి లోకల్ యాప్‌లో ఎంట్రీలు సమయానికి చేయాలని సూచించారు. వానాకాలం 2025 పంట సీజన్‌కు గాను జిల్లాలో మొత్తం 18 మక్కా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా, ఇప్పటివరకు 13 కేంద్రాల్లో 2149.5 క్వింటాళ్లు మక్క పంట రైతుల నుండి కొనుగోలు చేయబడిందని కలెక్టర్ తెలిపారు. రైతులు తమ పంటను తేమ శాతం 14% లోపు ఉండేలా తెచ్చి, కనీస మద్దతు ధర రూ. 2400/పొందాలని సూచించారు.ఈ సందర్భంలో అదనపు కలెక్టర్ విక్టర్, డిప్యూటీ ట్రైనీ కలెక్టర్ రవితేజ, సివిల్ సప్లై అధికారి వెంకటేశ్వర్లు, డీఎంసీ శ్రీకాంత్, డీసీఓ రామ్మోహన్, తహసిల్దార్ శ్వేత, ఎంపిడిఓ, పంచాయితీ కార్యదర్శి తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా మౌలానా అబుల్ కాలం ఆజాద్ జన్మదోత్సవం

**కామారెడ్డి,నవంబర్ 11(డిడి9 వార్త) :**

మైనారిటీ సంక్షేమ దినోత్సవం, మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదినోత్సవం సందర్భంగా మంగళవారం కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు విక్టర్, మదన్ మోహన్, డిప్యూటీ ట్రైనీ కలెక్టర్ రవితేజ, మైనారిటీ సంక్షేమ శాఖ ఇంచార్జి అధికారి జయరాజ్, డీ.పి.ఆర్.ఓ తిరుమల, విద్యార్థులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నవంబర్ 11న మైనారిటీ సంక్షేమ దినోత్సవాన్ని జరుపుకుంటారని, ఈ రోజే భారతదేశపు తొలి విద్యా మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదినం కూడా అని పేర్కొన్నారు.మౌలానా అబుల్ కలాం ఆజాద్ అసలు పేరు అబుల్ కలాం గులాం ముహియుద్దీన్. ఆయన మౌలానా ఆజాద్‌గా ప్రసిద్ధి చెందారు. భారత స్వాతంత్ర్య సమర యోధుల్లో ఒకరైన ఆయన గాంధీజీ ప్రారంభించిన సహాయ నిరాకరణ ఉద్యమానికి మద్దతు ఇచ్చి 1920లో భారత జాతీయ కాంగ్రెస్‌లో చేరి, 1940లో రామ్‌ఘర్ సమావేశంలో కాంగ్రెస్ అధ్యక్షుడయ్యారు. 1946 వరకు ఆ పదవిలో కొనసాగారు.స్వాతంత్ర్యం అనంతరం 1947 నుండి 1958 వరకు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ మంత్రివర్గంలో విద్యా మంత్రిగా పనిచేసి, భారతదేశ ఆధునిక విద్యా వ్యవస్థకు పునాది వేశారు. ఆయన ఆధ్వర్యంలో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (UGC), ఇండియన్ ఇన్స్టిట్యూట్స్ ఆఫ్ టెక్నాలజీ (IITs) వంటి ప్రధాన విద్యా, శాస్త్రీయ సంస్థలు ఏర్పాటయ్యాయి. మౌలానా అబుల్ కలాం ఆజాద్ 1992లో మరణానంతరం భారతదేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్నతో సత్కరించబడ్డారని కలెక్టర్ పేర్కొన్నారు.





# తేమ శాతం ఆధారంగా నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలి

- **వరి కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.**

**కామారెడ్డి,నవంబర్ 11(డిడి9 వార్త) :**

మంగళవారం కామారెడ్డి జిల్లా, ఇస్రోజి వాడి గ్రామంలోని వరి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అదనపు కలెక్టర్ విక్టర్, డిప్యూటి ట్రైనీ కలెక్టర్ రవితేజ లతో కలసి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.



ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో మట్లాడి వరి కొనుగోలు ప్రక్రియ, తేమ శాతం, తూకం విధానం, ధాన్యం నిల్వ సదుపాయాలపై వివరాలు తెలుసుకున్నారు. అలాగే కేంద్రంలో తూకం యంత్రాలు సరిగ్గా పనిచేస్తున్నాయా, తగిన బస్తాల సరఫరా జరుగుతున్నదా అనే అంశాలను పరిశీలించారు.అధికారులనుద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వరి కొనుగోలు నిర్వహించాలని, తేమ శాతం ఆధారంగా నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలని సూచించారు. ధాన్యం ఎండబెట్టే ప్రదేశాలను పర్యవేక్షించి అవసరమైన సూచనలు సలహాలు చేశారు.

రైతులు సమయానికి చెల్లింపులు అందేలా చర్యలు తీసుకోవాలని, కేంద్రాల్లో పారదర్శకత పాటించాలని ఆయన అధికారులను ఆదేశించారు.

ట్యాబ్ ఎంట్రీల పనితీరును వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో మొత్తం 427 కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటి వరకు రైతుల నుండి కొనుగోలు చేసింది 1,23,993 మెట్రిక్ టన్నులు, ఇందులో దొడ్డురకం 59,162, సన్నరకం 64,831.

11,196 మంది రైతుల నుండి కొనుగోలు చేయడం జరిగి,

రైతుల ఖాతాలో 145 కోట్లు జమ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై వెంకటేశ్వర్లు, DM శ్రీకాంత్, DCO రామ్మోహన్, ఎంపీడీవో, పంచాయితి సెక్రటరి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# కుట్టు మిషిన్లు పంపిణీ చేసిన ఆగ్రో కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు గారు



**బాన్సువాడ,నవంబర్ 11(డిడి9 వార్త) :**

బాన్సువాడ తాడ్కోల్ గ్రామంలో గ్రామ స్వరాజ్య సంస్థ ఆధ్వర్యంలో గత మూడు నెలలుగా నిర్వహించిన కుట్టు శిక్షణ కార్యక్రమం విజయవంతంగా పూర్తయింది. ఈ శిక్షణలో మొత్తం 42 మంది మహిళలు పాల్గొన్నారు. మంగళవారం జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు పాల్గొని, మహిళలకు కుట్టు మిషన్లు మరియు ధ్రువపత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ, మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు ప్రభుత్వం మరియు సంస్థలు ఎల్లప్పుడూ తోడ్పాటునిస్తాయి. భవిష్యత్తులో సంస్థ చేపట్టే కార్యక్రమాలకు కూడా నా వంతు సహాయం అందిస్తాను అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ గోపాల్ రెడ్డి, కామారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, బుడ్మి సొసైటీ వైస్ చైర్మన్ మధుసూధన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ప్రశాంతి, కోఆర్డినేటర్ మంజుల, జిల్లా మైనార్టీ అధ్యక్షులు ఖాలేకు బాయ్, కుమ్మరి రాజు, అబ్బాస్, లక్ష్మాగౌడ్, అందే రమేష్, బి. గోపి, హన్మండ్లు, అంజయ్య, అక్బర్, హుస్సేన్, సరగ్ల హన్మండ్లు తదితరులు పాల్గొన్నారు.

# సారు... న్యాయం చేయండి!

- **ఎన్టీపీసీ బూడిద ప్రభావిత బాధితులు**

**పెద్దపల్లి, నవంబర్ 11(డిడి9 వార్త)**

తమ ఊరి బూడిద చెరువు టెండర్ల విషయంలో ప్రభావిత ప్రాంత ప్రజలుగా తమకు అన్ని హక్కులు ఉన్నా ఎమ్మెల్యే మునుషులు పనులు చేసుకోనివ్వటం లేదని కుందన పల్లి గ్రామస్థులు ఆరోపించారు. స్థానిక పోలీసులు సైతం వారికే వత్తాసు పలుకుతున్నారంటూ మంగళవారం సిపి ను కలిసి గోడువెళ్లబోసుకున్నారు. అనంతరం వారు స్థానిక ఎఫ్ సిఐ క్రాస్ రోడ్డులో గల హనుమాన్ ఆలయ ఆవరణలో మీడియాతో మాట్లాడుతూ వారి పనులకు అడ్డుపడొద్దని గత వారం రోజులుగా స్థానిక ఎమ్మెల్యేను,పోలీసులను వేడుకుంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. దొంగెవరో తేలాలంటే తమ ఊరికి రావాలని సవాల్ చేశారు. కేటాయించినవారికి కాకుండా అక్రమంగా బూడిద తీస్తున్న వారి వివరాలు మీడియా ముందు బహిర్గత పరచాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభావిత ప్రాంతానికి సంబంధం లేని వారు అక్రమం గా బూడిద తరలిస్తే సహించేదిలేదన్నారు. సంబంధం లేని వ్యక్తులు ధర్నాలు చేయడం దేనికని ప్రశ్నించారు. కార్యక్రమం లో చిలుక ప్రసాద్,దువ్వాసి పరమేష్,,ఆలేటి గణేష్, చిలుక రాజేశం,జంగపల్లి నర్సయ్య,చిలుక శ్రీనివాస్,ఎండీ ఇన్నూస్ తదితరలు ఉన్నారు.





# పిట్లం పోలీస్ స్టేషన్‌పై జిల్లా ఎస్పీ ఆకస్మిక తనిఖీ

**కామారెడ్డి,నవంబర్ 11(డిడి9 వార్త) :**

జిల్లా ఎస్పీ శ్రీ యం రాజేష్ చంద్ర, మంగళవారం రోజు పిట్లం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ సిబ్బంది పనితీరును, రికార్డుల నిర్వహణను, స్టేషన్ పరిసరాల పరిశుభ్రతను సమీక్షించారు.తనిఖీ అనంతరం సిబ్బందికి తగు సూచనలు చేస్తూ, ప్రజల అవసరాలు మరియు సమస్యలను గుర్తించి, వారికి అనుగుణంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు.

# భద్రాద్రిలో భక్తికి పునాది

- **'జై శ్రీరామ్' ఇటుకల తయారీకి కలెక్టర్ ప్రత్యేక చొరవ**
- **భక్తుల భాగస్వామ్యంతో భద్రాచలం దేవస్థానంలో పవిత్ర నిర్మాణం**

**భద్రాచలం, నవంబర్ 11 డిడి9 వార్త**

భద్రాచలం శ్రీ సీతారామ దేవస్థానం ప్రాంగణంలో "జై శ్రీరామ్" ముద్రతో కూడిన ఇటుకల తయారీకి సంబంధించిన కార్యక్రమం త్వరలో పట్టాలెక్కనుంది. ఈ పవిత్ర నిర్మాణంలో భక్తులను భాగస్వాములను చేయాలనే లక్ష్యంతో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ ఇటుకలను తయారు చేసేందుకు అవసరమైన ప్రత్యేక అచ్చు (మోల్డ్)లను కలెక్టర్ బెంగళూరులో ప్రత్యేకంగా తయారు చేయించి, వాటిని దేవస్థానానికి చేర్చారు. కలెక్టర్ మంగళవారం భద్రాచలం పర్యటన సందర్భంగా, దేవస్థానంలో ఏర్పాటు చేసిన కాంపాక్టెడ్ స్టెబిలైజ్డ్ ఎర్త్ బ్లాక్ మిషన్‌ను స్వయంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా, దేవస్థానం ఈవో మరియు ఆలయ సిబ్బందితో కలెక్టర్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. భక్తులు ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొని, తమ చేతుల మీదుగా "జై శ్రీరామ్" అచ్చు ఉన్న ఇటుకలను తయారు చేయగలిగే విధంగా పకడ్బందీ కార్యాచరణను రూపొందించాలని ఆయన వారికి సూచనలు అందించారు. ఈ భక్తి స్ఫూర్తితో కూడిన కార్యక్రమం ఆలయ నిర్మాణ పనులకు మరింత పవిత్రతను చేకూర్చనుందని కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

భక్తులందరూ ఈ అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ వంతు సేవగా ఈ ఇటుకల తయారీలో భాగస్వాములు కావాలని ఆలయ అధికారులు కోరుతున్నారు.



# కారుణ్య అనాధాశ్రమంలో అన్నదానం, దుప్పట్ల పంపిణీ

- **ఉదారత చాటుకున్న పూనెం కృష్ణ దొర కుటుంబం**

**భద్రాచలం నవంబర్ 11 (డిడి9 వార్త)**

పట్టణంలోని శ్రీరామ్ నగర్ కాలనీలోని కారుణ్య అనాధాశ్రమంలో ఆదివాసి నాయకులు పూనెం కృష్ణ దొర కుటుంబ సభ్యులు తమ మానవత్వాన్ని చాటుకున్నారు. పూనెం కృష్ణ దొర మనమరాలు వేదాన్షిక మూడవ పుట్టినరోజు వేడుకలను అనాథ పిల్లల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, ఆశ్రమంలోని చిన్నారుల సమక్షంలో సంతోషాన్ని పంచుకున్నారు.

శీతాకాలం ప్రారంభమైన నేపథ్యంలో, ఆశ్రమంలోని 30 మంది అనాథ బాలబాలికలకు రక్షణగా ఉండేందుకు పూనెం కృష్ణదొర దంపతులు దుప్పట్లను అందజేశారు. అనంతరం పిల్లలందరికీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా పూనెం కృష్ణ దొర మాట్లాడుతూ... పిల్లలు భగవంతుని స్వరూపం అని పేర్కొన్నారు. పిల్లల మధ్య తన మనవరాలి పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం, వారితో సమయం గడపడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. తల్లిదండ్రులు లేని పిల్లలను చేరదీసి, అక్కున చేర్చుకుని, ఆశ్రయం కల్పించి, విద్య బుద్ధులు నేర్పుతున్న ఆశ్రమ నిర్వాహకులు సునీల్ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు అనంతమ్మ, మౌనిక, రామారావు, రామకృష్ణ, ఆదివాసి సమితి నాయకులు, అడ్వకేట్ పాయం రవి వర్మ, మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ కొప్పుల మురళి, కిరణ్ ఫ్లెక్స్ అధినేత విజ్జిగిరి రాజా కిరణ్, అడ్వకేట్ విజ్జిగిరి రవి తేజ, సీనియర్ ఫోటోగ్రాఫర్ బాబాజీ, కారుణ్య ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.







# మైనారిటీ గురుకులాన్ని సందర్శించిన జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి

**కామారెడ్డి,నవంబర్ 11(డిడి9 వార్త) :**

మైనారిటీ సంక్షేమ దినోత్సవం సందర్భంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మైనారిటీ గురుకుల కళాశాలను జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి జయరాజ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన వంటగది, భోజనశాలను పరిశీలించి, ఆహార నాణ్యతను, పరిశుభ్రతను పరిశీలించారు. హాస్టల్‌లో విద్యార్థినులతో మాట్లాడి వారి వసతులపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం వారితో కలిసి భోజనం చేసి విద్యార్థులను ప్రోత్సహించారు.గురుకుల నిర్వాహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన అధికారి, మంచి సేవలు కొనసాగించాలని సిబ్బందిని సూచించారు.



# ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం

**బోనకల్,నవంబర్11,(డిడి9 వార్త):**

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదినం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం సభ అధ్యక్షులు కళాశాల ప్రిన్సిపల్ నళిని శ్రీ మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలతో ఘనంగా సత్కరించి తనని ఉద్దేశిస్తూ మాట్లాడుతూ 1888 నవంబర్ 11వ తేదీన సౌదీ లోని మక్కలో జన్మించారు,తరువాత కలకత్తా లో వారి తల్లిదండ్రులు స్థిరపడ్డారు.స్వాతంత్ర సమరయోధుడు భారత ప్రభుత్వం తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్.అతను బహుభాషా కోవిదుడు అరబీ,ఇంగ్లీష్, ఉర్దూ, హిందీ, పెర్షియన్ ,బెంగాలీ భాషల్లో ప్రావీణ్యం కలిగినాడు. 1912 లో మౌలానా ఉర్దూలో ఆల్ హిలాల్ అనే వార పత్రిక ద్వారా ముస్లింలలో విప్లవాత్మక భావాలను పెంపొందించడానికి ప్రారంభించారు. హిందువులు, ముస్లింల మధ్య ఐక్యతను కుదిరించడంలో ముఖ్యమైన పాత్ర వహించారు దానికోసం 1916లో "అల్ బలఘ్" పత్రికను ప్రారంభించారు. ఖిలాఫత్ ఉద్యమం, సహాయ నిరాకరణ ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహ ఉద్యమము ల్లో గాంధీజీ తో పాటు భారత్ జాతీయ స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారు. భారత జాతీయ కాంగ్రెస్ కు 1923 మరియు 1940 లో అధ్యక్షుడిగా పని చేశారు. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 1947 నుంచి 1958 వరకు మొట్టమొదటి విద్యాశాఖ మంత్రిగా 11 సంవత్సరాల పాటుపనిచేశారు. అతని కృషితో స్థాపించబడిన ప్రధాన సంస్థలు, యుజిసి , ఐఐటి, సీఐ ఇ . మౌలానా విద్య సమాజంలో మార్పు తీసుకురావడానికి అత్యంత శక్తివంతమైన ఆయుధం అని నమ్మేవారు.ఫిబ్రవరి 22 1958 సంవత్సరంలో మరణించారు. 1992లో భారత దేశ అత్యున్నత గౌరవం భారతరత్న ప్రధానం చేయబడింది.ప్రతి సంవత్సరం నవంబర్ 11వ తేదీన ఆయన జన్మదినాన్ని జాతీయ విద్యా దినోత్సవంగా జరుపుకుంటున్నాము అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అంతోటి తిరుపతిరావు, అధ్యాపకులు రాజేంద్ర కుమార్, లక్ష్మీకాంతం, పద్మావతి, రామకృష్ణ, రమేష్, రాజేంద్ర, ప్రియ కుమార్ రెడ్డి, ఏ యూఎం కృష్ణ, లైబ్రరీ యన్ ఎ.మోహన్, యు డి సీ మదర్ సాహెబ్, ఎల్ డి సి జస్వంత్, రికార్డ్ అసిస్టెంట్ బుజ్జమ్మ, ఓయస్ అరుణ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏజన్సీ ' సంజీవని ' భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి

- **భద్రాచలం ఏరియా ఆసుపత్రి వైద్య సేవలు అద్భుతం -- కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అభినందన**
- **సమగ్ర వైద్యంతో జిల్లాకు మంచి పేరు**
- **వైద్యు బృందం ,సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని సూచన.**
- **భద్రాచలం ఏరియ ఆసుపత్రిలో శానిటేషన్, భవనాలు నిర్వహణ పై అసంతృప్తి**

**భద్రాచలం, నవంబర్ 11 (డిడి9 వార్త)**

ఏజెన్సీ గ్రామాలలో పనిచేస్తున్న వైద్యాధికారులు మరియు సిబ్బంది బాధ్యతాయుతమైన పనితీరు వలన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మంచి పేరు వచ్చిందని, ఇదే స్ఫూర్తితో పనిచేసి ప్రజల మన్ననలు పొందాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ వైద్య సిబ్బందిని కోరారు. ఈ సందర్భంగా ఏరియా ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యులు, సిబ్బందిని ఆయన అభినందించారు. మంగళవారం నాడు భద్రాచలంలోని ఏరియా ఆసుపత్రిని సందర్శించిన కలెక్టర్ గారు, ఆపరేషన్ థియేటర్ మరియు వివిధ వార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఇటీవల జిల్లాలో పర్యటించిన కామన్ రివ్యూ మిషన్ బృందం సభ్యులు భద్రాచలం ఆసుపత్రులలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై సంపూర్ణ సంతృప్తిని వ్యక్తం చేశారని తెలిపారు. మారుమూల ప్రాంతాలలో కూడా స్పెషలిస్ట్ వైద్య సేవలు అద్భుతంగా అందుతున్నాయని వారు కొనియాడారని అన్నారు. ఆసుపత్రులలోని అన్ని స్థాయిల సిబ్బంది శ్రద్ధ, అంకితభావంతో సేవలు అందిస్తున్నారని కామన్ రివ్యూ మీషిన్ బృందం పేర్కొన్నట్లు కలెక్టర్ తెలిపారు. మారుమూల ప్రాంతాలలోని ఆసుపత్రులతో పాటు ఏరియా ఆసుపత్రిలో కూడా స్పెషలిస్ట్ వైద్యులు, డయాలసిస్ సెంటర్లు, రేడియాలజిస్టులు, ఐసీయూ నిర్వహణ, ఆపరేషన్ థియేటర్ సేవలు అత్యుత్తమంగా ఉన్నాయని వారు ప్రశంసించారని ఆయన వెల్లడించారు. అయితే, భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో శానిటేషన్ నిర్వహణ సరిగా లేకపోవడం, ఆసుపత్రులలోని వార్డులలో స్లాబ్ పెచ్చులు ఉడటం వంటి లోపాలను కలెక్టర్ గమనించారు.





ఈ విషయాలపై సంబంధిత వైద్య సిబ్బందిపై ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు వహించాలని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని ఆయన హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో డి.సి.హెచ్.ఎస్. రవిబాబు, ఆసుపత్రి పర్యవేక్షకులు రామకృష్ణ, ఆర్.ఎం.ఓ. రాజేశ్వర్ రెడ్డి మరియు ఇతర వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్సీఆర్పీలు పనితీరు మెరుగుపరచుకోవాలి

- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవు.
- జిపిఎస్ పాఠశాలల్లో విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి
- ఐటీడీఏ పీఓ బి. రాహుల్

**భద్రాచలం, నవంబర్ 11 (డిడి9 వార్త)**

గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పనిచేయుచున్న ఎస్సిఆర్పీలు తప్పనిసరిగా తమ పనితీరును మెరుగుపరచుకోవాలని, జిపిఎస్ పాఠశాలలను క్రమం తప్పకుండా సందర్శించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశించారు. ఉద్దీపకం వర్క్ బుక్ చదవడంలో వెనుకబడిన పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించే ఎస్సిఆర్పీలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

మంగళవారం నాడు ఐటీడీఏ సమావేశ మందిరంలో జిపిఎస్ పాఠశాలల పనితీరుపై ఎస్సిఆర్పీలతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. జిపిఎస్ పాఠశాలల్లోని విద్యార్థుల విద్యాభ్యాసం మెరుగుపడడానికి 'ఉద్దీపకం' వర్క్ బుక్ 1, 2 లను ప్రవేశపెట్టడం జరిగిందని, అయితే కొన్ని పాఠశాలల్లో ఎస్సిఆర్పీల నిర్వహణ సరిగా లేకపోవడం వల్ల పిల్లలు వెనుకబడుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

**-- ఎస్సిఆర్పీలకు సూచనలు**

సంబంధిత ఎస్సిఆర్పీలు తప్పనిసరిగా జిపిఎస్ పాఠశాలలను సందర్శించి, వర్క్ బుక్ నిర్వహణ సక్రమంగా జరుగుతున్నదీ లేనిదీ పరిశీలించాలని కోరారు. ఏటీడీవోలు ఎస్సిఆర్పీల పనితీరును నిరంతరం గమనించాలని సూచించారు.



**ఉపాధ్యాయులకు హెచ్చరిక**

జిపిఎస్ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు ముందస్తు అనుమతి లేకుండా సెలవులు పెట్టకూడదని, ప్రతి రోజు పాఠశాలకు వచ్చేలా చూడాలని అన్నారు.

**-- హాజరుపై ప్రత్యేక శ్రద్ధ**

అశ్వరావుపేట బండారిగుంపు జిపిఎస్ పాఠశాలల్లో పిల్లలు బడికి రాకుండా పనులకు వెళ్తున్నట్టు తన దృష్టికి వచ్చిందని, పిల్లలందరూ బడికి వచ్చేలా ఉపాధ్యాయులు వారి తల్లిదండ్రులను ఒప్పించాలని అన్నారు.

**-- కఠిన చర్యలు**

ఇకనుంచి జిపిఎస్ పాఠశాలలను తాను స్వయంగా పరిశీలిస్తానని, ఉద్దీపకం వర్క్ బుక్ లోని పదాలు పిల్లలు సరిగా చెప్పకపోయినా, రాయకపోయినా ఆ ఉపాధ్యాయులపై శాఖపరమైన చర్యలతో పాటు సస్పెండ్ చేయడం జరుగుతుందని పీఓ బి. రాహుల్ స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, ఏసీఎంఓ రమేష్, ఏటీడీవోలు చంద్రమోహన్, భారతీదేవి, జీసీడీఓ అలివేలు మంగతాయారు మరియు ఎస్సిఆర్పీలు పాల్గొన్నారు.

# బీర్కూర్‌లో బీజేపీ ఆధ్వర్యంలో ర్యాలీ – ఢిల్లీలో ఉగ్రవాద దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన వారికి శ్రద్ధాంజలి

**బాన్సువాడ,నవంబర్ 1(డిడి9 వార్త) :**

నిన్న సాయంత్రం దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన బాంబు పేలుళ్లలో ప్రాణాలు కోల్పోయిన అమాయక ప్రజలకు శ్రద్ధాంజలి ఘటిస్తూ ఈరోజు బీర్కూర్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉగ్రవాదులను తీవ్రంగా ఖండిస్తూ, వారికి కఠినమైన శిక్ష విధించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. అనంతరం ఉగ్రవాదుల చిత్రపటాలను దహనం చేసి తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నాగేల్ల సాయికిరణ్, మండల ప్రధాన కార్యదర్శి మల్లెల యోగేశ్వర్, మండల ఉపాధ్యక్షులు వడ్ల బసవరాజ్, యువమోర్చా మండల అధ్యక్షుడు కొట్టే వినీష్, సీనియర్ నాయకులు బీరుగొండ, సాయిబాబ, పండరి, రాజు, విట్టల్, బీజేపీ కార్యకర్తలు నాగేష్, శ్రీనివాస్, ప్రవీణ్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు



# క్రీడల్లో ప్రతిభావంతులైన గిరిజన విద్యార్థులను గుర్తించాలి

- జోనల్ స్థాయి క్రీడల నిర్వహణపై పీఈటీలకు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి దిశానిర్దేశం

**భద్రాచలం, నవంబర్ 11 (డిడి9 వార్త )**



గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల్లో చదువుతున్న గిరిజన విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యం కలిగిన వారిని గుర్తించి, వారిని జోనల్ స్థాయి క్రీడల్లో పాల్గొనేలా సిద్ధం చేయాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి (పీఓ) బి.రాహుల్ సంబంధిత వ్యాయామ ఉపాధ్యాయులకు (పీఈటీలకు) సూచించారు. మంగళవారం రాత్రి ఐటీడీఏ ప్రాంగణంలోని సమావేశ మందిరంలో వ్యాయామ ఉపాధ్యాయులతో జోనల్ స్థాయి క్రీడల నిర్వహణపై ఆయన ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీఓ రాహుల్ మాట్లాడుతూ, ఐటీడీఏ జోనల్ స్థాయి క్రీడలను ఈ నెల 18, 19 తేదీల్లో కిన్నెరసాని క్రీడా పాఠశాలలో విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ క్రీడలను ఏడు జోన్ల మధ్య లీగ్ పద్ధతిలో నిర్వహించి, ప్రతిభ చూపిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేయాలని తెలిపారు. గెలుపొందిన జట్లకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేయాలన్నారు. వ్యాయామ ఉపాధ్యాయులు మరింత శ్రద్ధ వహించి, పదో తరగతి ఫలితాలతో పాటు క్రీడల్లో కూడా గిరిజన విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో ఓవరాల్ ఛాంపియన్‌షిప్ సాధించేలా కృషి చేయాలని కోరారు. కొత్త క్రీడలను ఎంచుకున్న పాఠశాలలకు క్రీడా పరికరాలు అందిస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థులకు ఉదయం, సాయంత్రం తప్పనిసరిగా వారికి నచ్చిన క్రీడలలో శిక్షణ ఇవ్వాలని పీఈటీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ డి. అశోక్, క్రీడల అధికారి బొల్లి గోపాల రావు, ఏటీడీవో చంద్ర మోహన్ సహా పలువురు సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భారత్ రూరల్ లైవ్‌లైన్ మిషన్ కార్యకలాపాలపై కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సమీక్ష

- గిరిజనుల స్వయం ఉపాధి పెంపునకు కృషి చేయాలి

**భద్రాచలం, నవంబర్ 11 (డిడి9 వార్త )**



గ్రామీణ ప్రజల, ముఖ్యంగా మహిళలు మరియు గిరిజన వర్గాల జీవితాలు, జీవనోపాధిని మెరుగుపరిచేందుకు కృషి చేస్తున్న భారత్ రూరల్ లైవ్‌లైన్ మిషన్ కార్యకలాపాలపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సమీక్ష నిర్వహించారు. మంగళవారం సాయంత్రం ఐటీడీఏ కార్యాలయంలోని పై అంతస్తులో ఉన్న BRLF స్టేట్ ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్ కార్యాలయాన్ని ఐటీడీఏ పీవో బి. రాహుల్ తో కలిసి కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 1860 సొసైటీ రిజిస్ట్రేషన్ చట్టం కింద నమోదు చేయబడిన స్వయంప్రతిపత్త సంస్థ అయిన BRLF, మారుమూల ప్రాంతాల గిరిజనులలో స్వయం ఉపాధిని పెంచేందుకు అవసరమైన ఆచరణాత్మక శిక్షణ అందించాలని సంస్థ సభ్యులను ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో జరుగుతున్న వినూత్న కార్యక్రమాలు, ప్రణాళికలు గిరిజనులకు అర్థమయ్యే రీతిలో వివరించాలని సూచించారు. ముఖ్యంగా, ఉత్పాదక ఇన్‌పుట్‌లు మరియు PMEGP (ప్రధాన మంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం) కింద కొన్ని మోడల్ కార్యకలాపాలను ప్లాన్ చేయడం ద్వారా జిల్లాలోని చిన్న రైతు సమగ్ర అభివృద్ధిని సాధించాలని, తద్వారా ప్రజల ఆదాయాలు మరియు జీవనోపాధిని పెంపొందించాలని ఆయన అన్నారు. బిఆర్ఎల్ఫ్ కార్యకలాపాలు నిరాటంకంగా కొనసాగేందుకు వీలుగా, ఎనర్సీ పక్కన ఉన్న భవనాన్ని సపరేటుగా కార్యాలయంగా ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆ భవనం ముందు స్థలాన్ని శుభ్రం చేసి, ప్లాంటేషన్ ఏర్పాటు చేయాలని జిపిఈఓ శ్రీనివాస్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఏవో సున్నం రాంబాబు, ఉద్యానవనాధికారి ఉదయ్ కుమార్, ఎస్ఓ భాస్కరన్ మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పెండింగ్ డి.ఏ., పి.ఆర్.సి. అమలు చేయాలి

- సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట పెన్షనర్ల నిరసన
- రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు ధర్నా, మెమొరాండం సమర్పణ

**భద్రాచలం, నవంబర్ 11 (డిడి9 వార్త):**

రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యల పరిష్కారంలో జాప్యం చేస్తోందని ఆరోపిస్తూ, రిటైర్డ్ ఉద్యోగులు ఈ రోజు భద్రాచలంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన దీక్ష చేపట్టారు. పెండింగ్‌లో ఉన్న డీ.ఏ. (డియర్‌నెస్ అలవెన్స్) బకాయిలు, పీ.ఆర్.సి. (పే రివిజన్ కమిషన్) సిఫార్సుల అమలు చేయకపోవడం పట్ల, అలాగే రిటైర్ అయిన ఉద్యోగులకు రావలసిన బెనిఫిట్స్ మరియు హెల్త్ కార్డులు మంజూరు చేయకపోవడం పట్ల ప్రభుత్వం తమకు అన్యాయం చేస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు ఈ నిరసన కార్యక్రమం నిర్వహించినట్లు పెన్షనర్లు తెలిపారు. నిరసన దీక్ష అనంతరం వారు తమ డిమాండ్లతో కూడిన మెమొరాండంను సబ్ కలెక్టర్ గారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ పెన్షనర్స్ జిల్లా అధ్యక్షులు చల్ల గుళ్ళ నాగేశ్వర రావు తో పాటు రాజబాబు, సుబ్బయ్య, వెంకటేశ్వర రావు, సుబ్రమణ్యం, నరసింహారావు, అలివేలు రామ్ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు. తమ సమస్యలు తక్షణమే పరిష్కరించాలని, లేనిపక్షంలో నిరసన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

